www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

యాదాద్రి భువనగిరి | మంగళవారం 29, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 286 | పేజీలు: 08 | వెల: 5/



## విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

- తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అసామాన్యం
- వర్ధంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళి
- నివాళులర్పించిన మంత్రులు, పలువురు నేతలు

హైదరాబాద్,జులై28(వార్త వేదిక సూర్య): తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతకుడు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్ స్మృతి స్థలంలో ఎస్ జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన మెమోరియల్ వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అలాగే అభివృద్దే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గణనీయమైన సేవలందించారని, ముఖ్యంగా యువతరానికి ఆయన ఆదర్శమని అన్నారు. విద్యార్థిదశ నుండి ఒక లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అందించిన మహనీయ సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్మృతి స్థల్ లో పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ,

మిగతా 2లో..

## రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్ర

- కార్యకర్తలతో కలిస సమావేశాలు
- జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు పర్యటనలు




హైదరాబాద్,జులై28(వార్త వేదిక సూర్య): తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాద యాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి

మిగతా 2లో..

## ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

- మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది
- ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
- పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం
- మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం
- లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ,జులై28(వార్త వేదిక సూర్య): ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

మిగతా 2లో..

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

- పహల్గామ్ ఉగ్రవాదుల హతం
- నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం

శ్రీనగర్,జూలై28(వార్త వేదిక సూర్య): జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్‌ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ




ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్

మిగతా 2లో..



## సిగాచీ మృతుల కుటుంబాలకు ఇంకెప్పుడు సాయం చేస్తారు..?

- కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు
- కుటుంబాలతో కలిసి కలెక్టరేట్‌కు హరీష్ నిరసన

సంగారెడ్డి,జూలై28(వార్త వేదిక సూర్య): సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటుంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటుంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు,

మిగతా 2లో..

## బీహార్ ఓటర్ల జాబితా సవరణ

- పార్లమెంట్ ఆవరణలో విపక్షాల నిరసనలు

న్యూఢిల్లీ,జులై28(వార్త వేదిక సూర్య): బీహార్ ఓటర్ల జాబితా సవరణ పై వరుసగా సోమవారం కూడా నిరసనలు కొనసాగాయి. అసాధారణ రీతిలో పార్లమెంట్ భవన ఆవరణలో పలు ప్రతిపక్ష పార్టీలు సవరణకు వ్యతిరేకంగా నిరసనలకు దిగాయి. ఈ ప్రదర్శనలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా




గాంధీ, ఖర్గే, రాహుల్, ఎస్‌పి నాయకులు అఖిలేష్ యాదవ్ కూడా పాల్గొన్నారు. సర్ కటౌట్లను చింపివేశారు. సర్‌పేరిట వెలిసిన

మిగతా 2లో..



## ఏపీలో పెట్టుబడులు పెట్టండి

- సింగపూర్‌తో మాది మూడు దశాబ్దాల అనుబంధం
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమ స్థానంలో రాష్ట్రం
- నవంబరులో విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు
- ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరంలో సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి,జులై28(వార్త వేదిక సూర్య): ఏపీలో పెట్టబడులు పెట్టండని ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్‌లు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులే లక్ష్యంగా సీఎంచంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేష్ బృందం రెండు రోజులుగా సింగపూర్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ రెండు రోజుల్లో అనేక కార్యక్రమాల్లో వీరిరువురూ పాల్గొన్నారు. సింగపూర్‌లోని పలు ప్రాజెక్టులను సందర్శించారు. సింగపూర్ తో ఏపీకి మూడు దశాబ్దాల అనుబంధం ఉందని ఈ సందర్భంగా చంద్రబాబు చెప్పారు. సింగపూర్ పర్యటనలో ఉన్న

మిగతా 2లో..

## ఖమ్మం జిల్లా పర్యాటక అభివృద్ధికి పెద్దపీట

- ఎకో, టెంపుల్ టూరిజంల అభివృద్ధికి ప్రణాళికలు
- అధికారులతో సమీక్షలో మంత్రులు తుమ్మల, జూపల్లి

హైదరాబాద్,జులై28(వార్త వేదిక సూర్య): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి పరిచి టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్, హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, ప్రొహిబిషన్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎం.డి. వల్లూరి క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ఏకో, టెంపుల్ టూరిజంలను అభివృద్ధిపరిచే ప్రణాళికలను సిద్ధం

చేయాలని రాష్ట్ర మంత్రులు అధికారులను ఆదేశించారు. పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లి వద్ద ఉన్న బౌద్ధస్థూపం, పర్ణశాల, భద్రాచలం టెంపుల్, కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరితహోటల్, కనిగిరిహిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కు, ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే, ఖమ్మంలో కొత్తగా ఒక హరిత హోటల్‌లను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో టూరిజం డెవలప్‌మెంట్‌కు అనువైన వాతావరణం, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఆలయాలు



ఉన్నాయని, వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రులు తెలిపారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం రామాలయంను మరింత అభివృద్ధిపరిచి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని, ఇందుకు టూరిజం డిపార్టుమెంట్, కార్పొరేషన్‌లు కృషి చేయాలని మంత్రులు తెలిపారు. అందుకు కావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని, ప్రైవేట్ భాగస్వామ్యంలో గాని వెంటనే మంజూరి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. జిల్లాలో టూరిజం డిపార్టుమెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి తగు కార్యాచరణను రూపొందించాలని

మిగతా 2లో..



## మోడీ కాదు.. రాహుల్ కన్వర్టెడ్

- కులగణన అంతా తప్పుల తడక
- రాబోయే ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేస్తాం
- మీడియా సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్,జులై28(వార్త వేదిక సూర్య): మోడీని న్వర్టెడ్ బీసీ అని సఎం రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని

మిగతా 2లో..

## గిరిజనుల సంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

- అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలు
- గిరిజన సలహా మండలి సమావేశంలో మంత్రి అడ్లూరి

హైదరాబాద్,జులై28(వార్త వేదిక సూర్య): గిరిజన సలహా మండలి గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలిస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ సమావేశం ద్వారా ఆయా లక్ష్యాలను సాధించడం ద్వారా గిరిజనులకు న్యాయం చేసే అవకాశం దక్కిందని అన్నారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ గిరిజన సంక్షేమ శాఖలో సోమవారం 7వ గిరిజన సలహా మండలి సమావేశం జరిగింది. రాజ్యాంగబద్ధమైన ఈ సలహా మండలిలో 16 అజెండా అంశాలతో పాటు- పలు అదనపు అజెండా అంశాల మీద చర్చ జరిగింది. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖామాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని అందరు గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, ట్రైకార్, జేసీసీ ఛైర్మన్లు పాల్గొన్నారు. ఈసమావేశంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ఏర్పాటైన సలహా మండలి సభ్యులు చర్చించి సలహాలిచ్చిన అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకున్నామని, అందుకు వారికి



ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యులు ఇంకా కొత్త అజెండాలు ఇస్తే వాటిని తర్వాత వచ్చే గిరిజన సలహా మండలి అజెండా అంశాలుగా చేరుస్తామన్నారు. ఈ రోజు చర్చించిన అంశాలు కొన్నింటిని పరిష్కరించుకోవడానికి ప్రధానమంత్రి సమయం తీసుకొని కలుస్తామన్నారు. సమావేశంలో పాల్గొన్న పంచాయితీ రాజ్ శాఖామాత్యులు డా. దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గిరిజనులందరికీ అవసరాన్నిబట్టి కేటాయింపులు జరగాలని, ప్రత్యేకించి ఆదిమవాసులకు ప్రత్యేక వెసులుబాట్లు

మిగతా 2లో..

## విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగామ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగామ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

## ఖమ్మం జిల్లా పర్యాటక అభివృద్ధికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉన్నందున, తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం పట్టణ సమీపంలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రదేశంలో ఏకో టూరిజంకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా ఖమ్మం పట్టణంలో హరిత హోటల్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, కొత్తగూడెంలో ఉన్న హరితహోటల్‌ని అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

# రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగి లో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదాన కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు. ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూర్ లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటుంది. ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేటలో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.

# బీహార్ ఓటర్ల జాబితా సవరణ

(మొదటి పేజీ తరువాయి)

చెత్త బుట్టల్లో ముక్కలు పడేశారు. బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ మిషన్‌తో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏకంగా ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుందని, ఎన్నికల సంఘం పాత్ర అయిందని ప్రతిపక్ష నేతలు విమర్శించారు. సోనియా , రాహుల్, ప్రియాంక, ఖర్గే ,టీఎంసి ఎంపిలు డెరెక్ ఓ బ్రెయిన్ , డీఎంకె ఎంపి కనిమొళి ఇతరులు ఈ ప్రక్రియ ఉపసంహరణకు డిమాండ్ చేస్తూ నినాదాలకు దిగారు. వారికి ప్రతిపక్ష ఎంపీలంతా వంత పలికారు. దీనితో సభా ప్రాంగణం దద్దరిల్లింది. సర్‌తో ప్రజాస్వామ్య హననం అంటూ భారీ స్థాయిలో కటౌట్లను పట్టుకుని ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో ప్రదర్శనకు దిగాయి. దీనితో భద్రతా సిబ్బంది అప్రమత్తం కావల్సి వచ్చింది. స్టాప్ సర్ అంటూ ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో నిరసనకు దిగడం ఇది ఐదోరోజు అయింది. పార్లమెంట్ మకరద్వారం వద్ద ప్రతిపక్ష ఎంపీలు గుమికూడారు. కాంగ్రెస్, టీఎంసి, డిఎంకె, ఆర్జేడీ, వామపక్షాల ఎంపిలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. దీనితో ఇండియా కూటమి సంఘటిత వైఖరి స్పష్టం అయింది. ఈ నిరసనలలో ఆప్ ఎంపిలు కన్పించలేదు. అణగారిన వర్గాల ఓటు హక్కును హరించివేసేందుకు కేంద్రం కుట్ర పన్నిందని, దీనిని అడ్డుకుని తీరుతామని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. పార్లమెంట్ ఉభయసభల్లోనే కాకుండా వెలుపల కూడా ప్రతిపక్షాలు తమ నిరసనలను ఉద్ధృతం చేయడంతో సర్ వ్యవహారం ఇక ఎటు నుంచి ఎటు దారితీస్తుందోనేది వెల్లడికాని పరిస్థితి ఏర్పడింది.

ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై ఆర్‌ఎస్ఎస్ బిజెపిల ఉమ్మడి మనువాద భావాల దాడికి అనుమతించేది లేదని విపక్షాలు స్పష్టం చేశాయి. సర్ ఓట్ల చోరీకి రూపొందించిన ప్రమాదకర దొడ్డిదారి. ప్రజాస్వామిక రాజ్యాంగ విలువలపై ప్రత్యక్ష దాడి అని రాహుల్ గాంధీ ఎంపిల ప్రదర్శన దశలో తెలిపారు. ప్రతిపక్షం అంతా సంఘటితంగా వ్యవహరించాలి. ఈ కుట్రను అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రక్రియను నిలిపివేసే వరకూ ప్రతిపక్షాల నిరసనలు ఆగబోవని ఆయనఫేస్‌బుక్ ద్వారా ప్రకటించారు.

# గిరిజనుల సంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

కల్పించాలని, ఐటీడీఏలను బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉప సభాపతి రామచంద్రు నాయక్, ఎంపీలు గొడం నగేష్, బలరాం నాయక్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా. ఎ. శరత్, అదనపు సంచాలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

# ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకం గా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టుబెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు. మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్ల రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయి ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయి లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయి చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయి తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు.

ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# ఏపీలో పెట్టుబడులు పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బృందం.. ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని ప్రసంగించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని, సింగపూర్ ప్రభుత్వంతో 3 దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ ప్రథమ స్థానంలో ఉందని చంద్రబాబు తెలిపారు. అమరావతి రూపకల్పన కోసం 2014లో సింగపూర్‌లో పర్యటించానని ఈ సందర్భంగా చంద్రబాబు ఫోరమ్ కు గుర్తు చేశారు. విశాఖలో నిర్వహించబోతున్న పెట్టుబడుల సదస్సుకు సన్నాహక సమావేశంగా సింగపూర్ లో ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షో ఏర్పాటు చేశారు. ఈ ఏడాది నవంబరులో విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు నిర్వహించనున్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్,ఆటోమొబైల్ ఇంకా అనేక రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై సీఎం ప్రజెంటేషన్ సింగపూర్ ప్రభుత్వంతో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎలాంటి ఉత్తమ విధానాలైనా సింగపూర్ నుంచే వస్తున్నాయని అన్నారు. స్వాతంత్య్రం తర్వాత మన నాయకులు మిళిత, సోషలిస్టు ఆర్థిక విధానాలు అవలంబించారు.

1947లోనే ఆర్థిక విధానాల్లో పోటీపడి ఉంటే భారత్ ఇప్పుడు ఎలా ఉండేదో ఆలోచించండి. ఎట్టకేలకు 1991లో ఆర్థిక సంస్కరణల బాట పట్టింది. భారత్ సంస్కరణలు చేపట్టిన 13 ఏళ్లకు చైనా అదే విధానం అవలంబించింది. 2014లో ఏపీ రాజధాని మాస్టర్ ప్లాన్ కోసం ఇక్కడికి వచ్చా. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దేందుకే మళ్లీ వచ్చాను. సింగపూర్‌లో అవినీతి అనేది ఉండదని విన్నాను. నేను తొలిసారి సీఎం అయినప్పుడు హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో సింగపూర్ టౌన్‌షిప్ ఏర్పాటు-చేయాలని కోరా. ఇప్పుడు ఏపీలో సింగపూర్ మాదిరిగా నగరాన్ని నిర్మించాలని సంకల్పించా. ఉచితంగా రాజధాని మాస్టర్‌ప్లాన్ ఇచ్చేందుకు సింగపూర్ ముందుకు వచ్చింది. అభివృద్ధిలో భారత్ వేగంగా ముందుకు సాగుతోంది. అదే బాటలో ఏపీ కూడా పయనించాల్సి ఉంది. పెట్టు-బడులకు ఇక్కడి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి. మేం సులభతర వాణిజ్య విధానాలను ప్రోత్సహిస్తున్నాం. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి పెట్టాం. నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐ, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా సదస్సు నిర్వహించనున్నాయి. దీనికి సింగపూర్ ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

# సిగాచీ మృతుల కుటుంబాలకు ఇంకెప్పుడు సాయం చేస్తారు..?

(మొదటి పేజీ తరువాయి)

క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటున్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార్ఖండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటుంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటుంబీకులు అంటున్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు



దులుపుకున్నారు. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..?

కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు. అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటికైనా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యసభ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు పదివేల కోట్ల రూపాయలు అలాగే నల్గొండ జిల్లాకు 400 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. విశిష్ట సేవలు అందించిన వ్యక్తిగా జైపాల్ రెడ్డిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అందించాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం అని, తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. స్టూడెంట్ లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అటు దేశానికి ఇటు తెలంగాణకు ఎన్నో విలువైన సేవలు అందించారని విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారని, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకోవటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. రాజకీయాల్లో మచ్చలేని మనిషిగా ఎదిగారని నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. స్వర్గీయ జైపాల్ రెడ్డి





కుటుంబాన్ని శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పరామర్శించారు.

స్మృతి స్థల్‌లో మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి ఘాట్ నందు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ మంత్రులు సంబాని చంద్రశేఖర్, మాజీ ఎంపీలు హనుమంతరావు, రవీంద్ర నాయక్, మధు యాష్కీ గౌడ్ ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, స్వర్గీయ జయపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి మెమోరియల్ వద్ద శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఇతర ప్రముఖులు నివాళులు అర్పించారు. జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను నేతలు పరామర్శించారు.

# మోడీ కాదు.. రాహుల్ కన్వర్టెడ్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు.

బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.. కానీ బీజేపీ ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు రాంచందర్ రావు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో బీసీల పాత్ర కీలకం.. వారికి అంతేస్థాయిలో ప్రయారిటీ ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

**గతేడాది పోలిస్తే పెరిగిన వినియోగం**

**సరఫరాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్**



హైదరాబాద్,జులై28(వార్త వేదిక సూర్య): గతేడాదితో పోల్చుకుంటే ఈ వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశమున్నందున విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ అధికారులతో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మిట్టల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి విద్యుత్ శాఖకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యుత్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశ్రామిక, వాణిజ్య రంగాలతో పాటు గృహ రంగంలో కూడా భారీ వినియోగం నమోదవుతుంది. దీనికి తోడు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండటంతో లక్షలాది మోటర్లు నిరంతరం నడుస్తున్నాయి. ఫలితంగా వర్షాల సీజన్‌లో కూడా భారీగా డిమాండ్ నమోదవుతున్నది. గతేడాదిజులై 31 న 13541 మెగావాట్లుగా నమోదయిన గరిష్ట డిమాండ్ ఈ ఏడాది జులై 16న 14.05 శాతం పెరుగుదలతో 15443 మెగావాట్లుగా నమోదయ్యిందన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

## - అత్తాపూర్ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా రావుల జగన్

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 28(వార్త వేదిక సూర్య):** రావుల జగన్‌ను భారతీయ జనతా పార్టీ (బీజేపీ), అత్తాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా తిరిగి నియమించారు. ఈ సందర్భంగా ఆయన రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్‌కు, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సులిగే వేంకటేష్‌కు తనపై ఉంచిన నమ్మకానికి, మద్దతుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలకు, ప్రజల ఆకాంక్షలకు కట్టుబడి ఉంటానని పునరుద్ఘాటించారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా కార్యదర్శి కొమురయ్యలకు తన స్ఫూర్తిగా, మార్గదర్శకులుగా నిలుస్తున్నారని జగన్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా స్థాయి నాయకుల నుండి బూత్ స్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీకి సేవ చేయడం తనకు గౌరవం, బాధ్యత అని భావిస్తున్నానని, అందరి ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

# పాత్రికేయులను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, జూలై 28(వార్త వేదిక సూర్య):**

కోరుట్ల సూర్య దినపత్రిక పాత్రికేయులు గోరువంతుల నారాయణ కు ఇన్ఫెక్షన్ కారణంగా కాలును తొలగించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామంలో గల నారాయణ స్వగృహానికి



వెళ్లి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అలాగే సీనియర్ పాత్రికేయులు అలీ నవాబ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పరామర్శలు జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎంపీడీవోకు వినతి పత్రం

**కోరుట్ల, జూలై 28(వార్త వేదిక సూర్య):**

కథలాపూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రధాన రహదారి నుండి మాడల్ స్కూల్ వరకు మంజూరు అయిన రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కథలాపూర్ ఎంపీడీఓ కు వినతిపత్రాన్ని



అందించారు. ఈ రహదారి కోసం ప్రభుత్వం రూ. 1.30 కోట్లు మంజూరు. చేసిందని, భూమి పూజ చేసి 8 నెలలు గడిచినా పనులు ప్రారంభించలేదన్నారు. మోడల్ స్కూల్,కస్తూరిభా స్కూల్, జూనియర్ కళాశాల కు ఈ. దారిలో వెళ్లే విద్యార్థులకు వర్షం కురిసినప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పనులు వెంటనే ప్రారంబించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి,గాంధారి శ్రీనివాస్,ఎగ్యారపు జలందర్, గడ్డం జీవన్ రెడ్డి,ప్రసాద్,కాసోజి ప్రతాప్ బీజేపీ నాయకులుపాల్గొన్నారు.

# కుట్టి వెల్లోడి ఆసుపత్రిలో జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జూలై 28(వార్త వేదిక సూర్య):**

సీతఫలమండి లోని కుట్టి వెల్లోడి ఆసుపత్రిలో జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ, శ్రీకాంత్, మెడికల్ హెల్త్ ఆఫీసర్ లో తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈ సమావేశంలో బస్తీ దవాఖాన పనితీరు సమీక్ష,రోగుల హాజరు వివరాలు,రోజువారీ సేవల అమలు - OP, Maternal Care, Immunization, ఆశావర్కర్ల పనితీరు



గర్భిణీ, బాలింత సేవల గురించి ఇంటింటి సందర్శనలు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు,ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించినట్లు కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు తమ పని అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలపై సూచనలు తెలియజేశారు, సమస్యలపై తగిన చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ, కే.శ్రీకాంత్,కుట్టి వెల్లోడి ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష, మహ్మద్ గూడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎలిజబెత్,ఆశావర్కర్లు, ఏ.ఎన్.ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# బుద్వేల్ ప్రధాన రహదారి బీభత్సం - ప్రజలు తీవ్ర ఇబ్బందులు

## దయనీయంగా మారిన బుద్వేల్ రహదారి - కష్టాల్లో జనజీవనం

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 28(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ మండలంలోని బుద్వేల్ ప్రాంత ప్రజలు ప్రస్తుతం తీవ్రమైన రహదారి సమస్యలను ఎదుర్కొంటున్నారు. అపోలో ఫార్మసీ నుండి కుసుమ హరినాథ్ మందిరం వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా గుంతలు, పగుళ్లతో దయనీయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వలన రహదారి పరిస్థితి మరింత విషమంగా మారింది.

ముఖ్యంగా ఈ మార్గాన్ని ఉపయోగించే గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, విద్యార్థులు, వృద్ధులు మరియు రోజూ ఉద్యోగాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఈ ప్రమాదకర మార్గాన్ని తప్పనిసరిగా దాటి ప్రయాణించాల్సి వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. అంతేకాక, ఆస్ట్రా మెడికల్ షాప్ ముందు వర్షపు నీరు నిలిచిపోయి, దోమల పెరుగుదలకు దారి తీస్తున్నదని స్థానికులు గుర్తించారు. ఇది ఆరోగ్య సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉన్నదని వారు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యలపై స్పందించాలని కోరుతూ, స్థానిక నివాసి యాదయ్య గారు గౌరవనీయ ఉప కమిషనర్‌కి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. రహదారిని విస్తరించి తారు వేయడం, అలాగే నీరు నిలిచే ప్రాంతాల్లో పారుదల సదుపాయాలను కల్పించాలని అధికారులను కోరారు.

ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే ఈ పరిస్థితికి సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసి పరిష్కారం అందించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రూ.1.40 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 28(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ సర్కిల్-11 పరిధిలోని అత్తాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ. 1.40 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు.

ఈ సందర్భంగా, తేజస్వినగర్, లక్ష్మీ నగర్, రెడ్డి బస్తీ, సిక్ చావని ప్రాంతాలలో రూ. 91 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్, ప్యాచ్ వర్క్‌లకు శంకుస్థాపన చేశారు.

అదేవిధంగా, అత్తాపూర్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో రూ.49 లక్షల వ్యయంతో యూజీడీ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు కూడా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల దీర్ఘకాల డిమాండ్లను నెరవేరుస్తూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులన్నీ పూర్తయితే స్థానికులకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా యూజీడీ పనులు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అభివృద్ధి పనులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, జూలై 28(వార్త వేదిక సూర్య):** కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఎస్‌డిఎస్ నిధులు మంజూరు కాగా అందుకు సంబంధించిన పనులను ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం పోచమ్మల సంఘ సభ్యులు జువ్వాడి నర్సింగరావు ను మర్యాద పూర్వకంగా కలిశారు.

అనంతరం అంబేద్కర్ సంఘ మహిళలు కలిసి నిధులు మంజూరు చేయాలని కోరుతూ సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు నిధుల మంజూరు కృషి చేస్తానని హామీ ఇచ్చారు



అనంతరం పైడిమడుగు గ్రామ ప్రభుత్వ పాఠశాలకు ఎస్ డి ఎఫ్ నిధుల మంజూరు కాగా అందుకు సంబంధించిన పాఠశాల అదనపు గది పనులను ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ అయిలాపూర్ పైడిమడుగు గ్రామ ప్రభుత్వ పాఠశాలకు కలిపి 29 లక్షల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, సత్యనారాయణ,పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలి

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్

**నల్లగొండ,జూలై 28 (వార్తా వేదిక సూర్య):** వికలాంగుల, వృద్ధుల, చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంపుకై మందకృష్ణ మాదిగ ఆగస్టు 13న హైదరాబాద్ కేంద్రంగా తలపెట్టిన చేయూత పింఛన్ దారుల మహాగర్జన సదస్సుకు, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి హుజూర్ నగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆగస్టు 1 న హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్ దారుల సూర్యాపేట జిల్లా సదస్సుకు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరవుతున్నందున, చేయూత పింఛన్దారులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అధికారంలోకి వచ్చిన నెల నుంచే చేయూత పింఛన్లను అన్నింటిని పెంచుతామని, వికలాంగులకు అయితే ఆర్టీసీలోను ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ



చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామని, వృద్ధులకు, వితంతులకు, గీత కార్మికులకు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు పెంచుతానన్న పింఛన్లు పెంచకుండా పింఛన్దారుల పట్ల ప్రదర్శిస్తున్న వివక్షను వెంటనే విడనాడి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా చేయూత పెన్షన్లను అన్నింటినీ పెంచాలని, ముఖ్యంగా వికలాంగులకు 6000 తీవ్రవైకల్యం కలిగిన వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిరిగానే 15000 రూపాయల పింఛన్లు ఇవ్వాలని, దాదాపు వికలాంగులకు సంబంధించి ప్రధానమైన 25 డిమాండ్లను అమలుచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనే అంశాలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

సంఘం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గడ్డం ఖాసిం, వికలాంగుల హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత సతీష్, హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు ఇందిరాల పిచ్చయ్య, లక్ష్మణరావు, సంఘం మహిళా నాయకురాలు రూపా రాణి, పుల్లయ్య, సంఘం సీనియర్ నాయకులు కాలం శ్రీనివాసులు, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రెడాయి నూతన కమిటీ ఎన్నిక

## క్రెడాయి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, జిల్లా ఛాంబర్ చైర్మన్ బండారు ప్రసాద్



**నల్లగొండ,జూలై 28 (వార్తా వేదిక సూర్య):** క్రెడాయి ద్వారా రియల్ ఎస్టేట్ వ్యాపారమే కాక అనేక సామాజిక కార్యక్రమాల్లో ముందుంటుందని క్రీడాయి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, జిల్లా ఛాంబర్ చైర్మన్ బండారు ప్రసాద్ అన్నారు. సోమవారం కన్ఫ దే రేషన్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యవర్గ సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ, హరితహారం, చలివేంద్రాలు, ఇంజనీర్స్ డే లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సంఘంలో ఉన్న సభ్యుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, క్రీడై జిల్లా భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమంచి రాజలింగం, నాంపల్లి మనోహర్, దూదిపాల వెంకటరెడ్డి, అల్లి మల్లికార్జున్, బొడ్డు పల్లి సతీష్, శిఖిలం పట్ల పృద్వి రాజు,పున్న పవన్ కుమార్, ఎన్నికల అధికారులు శ్రీధర్ రెడ్డి, సముద్రాల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక...

చైర్మన్ గా బండారు ప్రసాద్, అధ్యక్షుడిగా బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎలక్టెడ్ ప్రెసిడెంట్ గా ఆమంచి రాజా లింగం, జనరల్ సెక్రటరీగా నాంపల్లి మనోహర్, కోశాధికారిగా దూదిపాల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎదుర్ల శ్రీధర్ రెడ్డి సముద్రాల శ్రీనివాసరావు ఆవుల శ్రీను మందడి వెంకట్ రెడ్డి జాయింట్ సెక్రటరీగా గుండబోయిన వెంకన్న బొడ్డుపల్లి సతీష్ పృథ్వి రాజ్ రామారావు ఆర్గనైజింగ్ సెక్రటరీగా వంగాల అనిల్ రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.



# విద్యుత్ ప్రమాద బాధితున్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, జూలై 28(వార్త వేదిక సూర్య):**

కోరుట్ల పట్టణంలోని ఏసుకొని గుట్ట ప్రాంతానికి చెందిన కృష్ణ అనే యువకుడు ఇటీవల విద్యుత్ ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందు తు స్వగృహం కోరుట్లకు వచ్చిన కృష్ణను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం రోజున పరామర్శించారు జువ్వాడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పాల ప్రభాకర్, అన్వర్ తదితరులు ఉన్నారు.



# దశదిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం, జూలై 28 (వార్తా వేదిక సూర్య): మండల కేంద్రానికి చెందిన ప్రజా జ్యోతి రిపోర్టర్ చిలువేరు వీరేశం . తండ్రి చిలువేరు నర్సింహ్మా దశదీన కర్మ. రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో హాజరైన వారి చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, గుత్త ప్రేమ్ చందర్ రెడ్డి , ఉప్పల లింగస్వామి, మాజీ సర్పంచ్ కొంౘ్ రెడ్డి నర్సింహ్మా, నవతెలంగాణ రిపోర్టర్ చిలువేరు అంజయ్య, వార్తా మిర్రర్ రిపోర్టర్ చిలువేరు జంగయ్య,మనం రిపోటర్ చిలివేలు రమేష్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, ఈసా ఖాన్, రాచకొండ రమేష్ బాబు, ఉప్పరగొని యాదయ్య, చిలుకూరి శీను, గుని గంటి రాజు, బద్దుల యాదగిరి యాదవ్, ఉప్పల నాగరాజు, పర్సబోయిన. నర్సింహ్మా. అబ్బన గోని వంశీ, చిలువేరు అంజయ్య, చిలువేరు శీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి

**- ఎస్సై ఎం.సంజీవ రెడ్డి**

గట్టుప్పల, జూలై 28 (వార్తా వేదిక సూర్య): విద్యార్థులు మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చదువే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎస్సై సంజీవ రెడ్డి తెలిపారు. సోమవారం గట్టుప్లల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై వ్యతిరేకంగా విద్యార్థులకు అవగా





హన కల్పించారు. ఎస్సై సంజీవ రెడ్డి మాట్లాడుతూ యువత విద్యార్థులు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు చెడు వ్యాసానాలకు దూరంగా ఉండాలని కోరారు. ఫోన్‌లో ఆన్లైన్ గేమ్స్ అడవద్దని అనేక కుటుంబలు లక్షల రూపాయలు పోగొట్టుకొని అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటు న్నారని విద్యార్థులు ఆన్లైన్ గేమ్స్‌కు దూరంగా ఉండాలని సైబర్ నేరగాళు ఫోన్లో లింక్స్ పంపించిన వాటిని ఓపెన్ చేయొద్దని తెలిపారు. మండల పరిధిలోని ఎక్కడైన బెల్టుషాపుల మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని బెల్టుషాపుల్లో మద్యం విక్రయిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంజీవ రెడ్డి, ఎంఈఓ అమృతదేవి పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం

# నూతన కార్యవర్గం ఎన్నిక

భూదాన్ పోచంపల్లి, జూలై 28 (వార్తా వేదిక సూర్య): పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని మాదిగ మహాజన సంఘం , అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్య క్షుడిగా పెద్దల సుధాకర్, ఉపాధ్యక్షులుగా నల్ల లింగస్వామి. కుక్క శివ, ముఠాపురం రవి, ప్రధాన కార్యదర్శిగా కుక్క బాల నరసింహ, సహాయ



కార్యదర్శులుగా పెద్దల శ్యాంబాబు, నల్ల మహేందర్, క్రీడాల కార్యదర్శి కుక్క అరుణ్, పెద్దల నవీన్, ప్రచార కార్యదర్శి కొమ్ము ఎల్లేష్ ,కుక్క వినోద్ , సాంస్కృతిక కార్యదర్శి నల్ల శివ, కుక్క సంపత్, సహాయ సాంస్కృతి కార్యదర్శి ఓరుగంటి రాకేష్, గౌరవ అధ్యక్షులుగా కరగల్లకుమార్ ,కుక్క స్వామి, గౌరవ సలహాదారులు పెద్దల చక్రపాణి ,చెరుకు వెంకటేష్, పోతగల శ్రీను, తదితరులు ఎన్నికయ్యారు.

# 30న పాటిమాట్లలో బి.ఆర్.ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

మోత్కూరు, జూలై 28 (వార్తా వేదిక సూర్య): ఈ నెల 30న బి.ఆర్.ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండలంలోని పాటిమట్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీ నర్సింహ్మా స్వామి ఫంక్షన్



హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ సోమ వారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతి థులుగా మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్ హాజరౌతున్నారని చెప్పారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ రైతుబంధు సమితి సభ్యులు, యువజన, విద్యార్థి ,మహిళ విభాగాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# బిక్షపతి గౌడ్‌ను పరామర్శించిన ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్

మోటకొండూరు, జూలై 28 (వార్తా వేదిక సూర్య): మండలం ముత్తిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బొడిగె బిక్షపతి ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యంతో ఆస్పత్రి లో చికిత్స పొంది డాక్టర్‌ల సలహా మేరకు ఇంటి వద్ద ఉంటున్నారు. సోమ వారం అతనిని ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు నూనె ముంతల సంతోష్ గౌడ్, సీనియర్ నాయకులు చాడా శశిధర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కొమ్మగాని ప్రభాకర్, ఓర్సు యాదగిరి, పంతుల రవీందర్, బొడిగె మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫోటో పెట్టాలి

మోత్కూరు, జూలై 28 (వార్తా వేదిక సూర్య): రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టేటట్లు వెంటనే తగుచర్యలు తీసుకోవాలని బా.జ.పా.పట్టణ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ప్రభుత్వ కార్యాలయాలలో పెట్టాలని కోరుతూ బా.జ.పా. ఆధ్వర్యంలో గ్రీవెన్స్" డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో.అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి కోసం భారత ప్రధాని పారదర్శకంగా నిధులు కేటాయిస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పెట్టి గౌరవించుకోవాల్సిన అవసరం బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు ప్రపంచ దేశాల ప్రధాని మంత్రులతో భారత ప్రధాని అత్యంత ప్రాముఖ్యత గల మోడీ ఒకరని .అలాంటి ప్రధానమంత్రి



ఫోటో ప్రతి కార్యాలయంలో ఉండవల్సిన అవసరం ఉన్నందున అన్ని ప్రభుత్వ శాఖలలో నరేంద్ర మోడీ చిత్రపటాలను ఉండేటట్టు వెంటనే తగు చర్యలు తీసుకోవా లని ఆడిషినల్ కలెక్టర్ కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు సోమయ్య విలేకరులకు తెలిపారు.

# బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించాలి

**చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు**

మోత్కూరు, జూలై 28 (వార్తా వేదిక సూర్య): బీసీల పట్ల బీజేపీ ధ్వందవైఖరి వీడి, బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే బీసీ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఆయన మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ బిల్లు విషయంలో బీజేపీ ధ్వంద వైఖరికి పాల్పడుతుందని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన 42 శాతం రిజర్వేషన్ బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చిన బీజేపీ, కేంద్రంలో భిన్నంగా వ్యవహారిస్తుందని, ఇందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వాఖ్యలే నిదర్శనమని విమర్శించారు. దేశంలో ప్రతిపక్షాల ఒత్తిడి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం కులగణన ప్రకటన చేసిందని కానీ, కులగణన చేపట్టెందుకు అవసరమైన మార్గదర్శకాలు ఇప్పటికి ఎందుకు ప్రకటించలేదని వెంకటనర్సు ప్రశ్నించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి తదితర విష యాలలో అనేక సంచార జాతులు వెనుకబడి ఉన్నాయని, వారి స్థితిగతులు తెలుసుకునేందుకు సమగ్ర సామాజిక సర్వేకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందించి కులగణనకు సంస్థాగతమైన కాలపరిమితి విధించడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. కులాల లెక్కలతో హిందువులను ఐక్యం చేయడం సాధ్యం కాదనే భయంతోనే కులాలను మరిపించి మతాన్ని పైకి లేపేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం.చేశారు.



భారత ప్రధాని తాను బీసీనే నని గొప్పలు చెబుతున్నారని...బీసీలకు కావాల్సిన రిజర్వేషన్లు కేటాయించకుండా గత 5 ఏళ్ల క్రితం అగ్ర కులాల 10% రిజర్వేషన్లు ఎలా కల్పించారని ప్రశ్నించారు. ఇప్పటికైనా భా.జ.పా మత రాజకీయాలు మానుకొని దేశ జనాభాలో 70% ఉన్న బీసీలకు చట్ట సభలలో 50% రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# రామన్నపేట- పెద్దకాపర్తి బీటీ రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేయాలి

రామన్నపేట, జూలై 28 (వార్తా వేదిక సూర్య): రామన్నపేట నుండి పెద్దకాపర్తి వరకు ఉన్న గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న బిటి రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ సర్పంచ్ జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సోమవారం గ్రామ ప్రజలతో రోడ్డుపై నిరసన తెలిపి అనంతరం ఆర్ & బి డిఈ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం డిఈ సురేందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం వందలాది వాహనాలు వెళ్లే ప్రధానమైన రహదారి గుంతల మయంగా మారడంతో రాత్రి వేళల్లో లోతైన గుంతల మధ్య ద్విచక్ర వాహనాలు పడి ప్రమాదాలు జరుగుతున్నవని, ప్రయాణాలు నరక కూపంగా మారుతున్నాయని అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించిన చలనం లేకుండా పోతుందని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడవద్దని తెలియజేశారు. వెంటనే ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చి సమస్యను పరిష్కరించాలని, నూతన రోడ్డును కూడా నిర్మించాలని అన్నారు. స్పందించిన డిఈ రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని తాత్కాలిక మరమ్మత్తులు చేస్తామని రోడ్డు వెడల్పు కోసం ఇప్పటికే ప్రతిపాదన పంపామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు నాయకులు ఎర్ర కాటమయ్య, బాలగోని నరసింహ, గోపగోని సహదేవ, పొట్లచెరువు నాగయ్య, శనగండ వెంకటేశ్వర్లు,ఎర్ర రామలింగం, గుజుల సంజీవరెడ్డి,గుణగంటి మల్లేశం, గోలి అంజయ్య, చానకొండ రామచంద్రం, జల్లెల మల్లేశం, ఆవనగంటి శేఖర్, ఆకిటి మల్లేశం, ఆకిటి స్వామి, బాత్క బిక్షం, బత్క మారయ్య, తీర్పాల మల్లయ్య, ఆకిటి సత్తయ్య, కల్లూరి మల్లేశం,ఎర్ర సత్తయ్య,ఎర్ర అలివేలు తదితరులు పాల్గొన్నారు.




# 29న చౌటుప్పల్‌లో సిపిఐఎం జిల్లా విస్తృత సమావేశాన్ని జయ ప్రదం చేయండి

**బొలగాని జయరాములు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు.**

మోటకొండూరు,జూలై 28 (వార్తా వేదిక సూర్య): ఈనెల 29 వ తేదీన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరుగుతున్న సిపిఐఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశాన్ని జయ ప్రదం చేయాలని సిపిఐఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయ రాములు సిపిఎం నాయకులకు పిలుపునిచ్చారు. మూటకొండూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ప్రజా సమస్యలపై ఈ సమావేశంలో చర్చించి వాటి పరిష్కారం కోసం భవిషత్ ప్రణాళిక రూపొందించుకోవడం జరుగు తుందని ఇట్టి సమావేశంలో ఎంపిక చేయబడిన



పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు పార్టీ మండల నాయకులు వడ్డెబోయిన మహేందర్ బందెల పోచయ్య చీరాల ఉపేందర్ చెరుకు అనిల్ కొల్లూరి సుధాకర్ కొల్లూరి రమేష్ భైరపాక సర్వే య్య కొమ్మగాని దశరథ కాలియా గోపాల్ దుంప సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

మోటకొండూరు, జూలై 28 (వార్తా వేదిక సూర్య): మోటకొండూరు మండలం చాడ ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన అవనగంటి రేణుక కు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఈర్ల




మైసయ్య ఆధ్వర్యంలో క్వింటల్ బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో మేస్త్రీలు, గ్రామ శాఖ అధ్యక్షుడు వీసం అంజయ్య ,దేవరాజు పోచయ్య, బోడ అంజయ్య, గడ్డం జహంగీర్ ,అన్నబోయిన నరసింహ, దేవరాజు రమేష్ ,కోటం బిక్షపతి, పసుల బాలస్వామి, లక్ష్మయ్య మేస్త్రిలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్లలో ఉచిత వైద్య పరీక్షలు

ఆత్మకూరు (ఎం), జూలై 28 (వార్త వేదిక సూర్య):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో సి.ఎస్.సి హెల్త్ కేర్,తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు చేశారు.ల్యాబ్ టెక్నీషియన్లు శ్రీ లక్ష్మీ, ఇందిరా లు మాట్లాడుతూ..లేబర్ కార్డ్ కల్గిన ప్రతి ఒక్కరు ఉచిత వైద్య పరీక్షలు వినియోగించుకోవాలని, ఈ వైద్య సేవలో గుండె సంబంధిత, కిడ్నీ సంబంధిత, క్యాన్సర్,థైరాయిడ్,మూత్ర,బీపీ,షుగర్, రక్త పరీక్షలు చాలా రకాల వ్యాధిలకు ఉచితంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తున్నామని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.






## మోత్కూరు ఏ.పిఎంగా పక్కీరయ్య రాక



మోత్కూరు, జూలై 28 (వార్తా వేదిక సూర్య): ఇందిరా క్రాంతి పథకంలో ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో పనిచేస్తున్న ఏ.పి.ఎం పక్కిరయ్య మోత్కూరు ఏ.పి.ఎం గా రానున్నారు. ఈ విషయంపై ఎ.పి.ఎం పక్కిరయ్య బదిలీ విషయం అడుగగా మోత్కూరుకు బదిలీ అయినా మాట వాస్తవమేనని.. మోత్కూరు ఏ. పి. ఎం గా . ఆగస్టు 1 తేదీ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నట్లు పక్కీరయ్య విలేకరులకు తెలిపారు.కాగా ఇక్కడ పనిచేస్తున్న ఏపిఎం వెంకన్న గుండాల మండలానికి బదిలీ అయ్యారు.

## ఘనంగా గంగుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

రామన్నపేట, జూలై 28 (వార్తా వేదిక సూర్య): కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్



సెంటర్ వద్ద కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, పున్న జగన్ మోహన్, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, పూస బాల నరసయ్య, గంపల రామచంద్రారెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి,గోదాసు పృధ్వి రాజ్, ఎండి రెహాన్, మదూరు జ్యోతి,వనం చంద్రశేఖర్, గుత్తా నర్సిరెడ్డి, పెద్దగోని వెంకటేశం,ఎండి అక్రమ్, కడమంచి సంధ్య,గురజాల అంజిరెడ్డి, ఎండి నాసర్, బొడ్డు సురేందర్ రావు,చలమల్ల లింగారెడ్డి, గోదాసు శ్రీమన్నారాయణ,కొండ శేఖర్, మేడి రాములు, సుక్క శ్రావణ్, ఎడ్ల సురేందర్ రెడ్డి,సాల్వేరు లింగం,కోట సుధాకర్, కూనూరు క్రిష్ణ, ఎర్ర శేఖర్, గార్డసు సురేష్, కక్కిరేణి విజయ్, నోముల చిరంజీవి, గొలుసుల ప్రసాద్,బొంత మల్లేష్,కొమ్ము శేఖర్, నోముల ప్రవీణ్, నోముల విష్ణు, గురుకు శివ తదితరులు పాల్గొన్నారు.

## డోర్ డెలివరీ చార్జీలు అదనంగా వసూలు చేస్తున్న మోత్కూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై అడిషనల్ కలెక్టర్‌కు వినతి



మోత్కూరు, జూలై 28 (వార్తా వేదిక సూర్య): మోత్కూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ గ్యాస్ నిర్వాహకులు వినియోగదారులకు పట్టణ ప్రజలకు డోర్ డెలివరీ ఉచితంగా చేయకుండా బిల్లుపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తెలంగాణ వినియోగదారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య ఆరోపించారు సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా తెలంగాణ వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలోకు వినతిపత్రాన్ని అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమయ్య విలేకరు లతో మాట్లాడుతూ కాంట్రాక్టర్ డోర్ డెలివరీ చేయకుండా గోదాం వద్ద ప్రధాన కూడలి వద్ద సిలిండర్లు సరఫరా చేస్తూ బిల్లుపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు హోటల్స్ లో వెల్డింగ్ కారా?నాలో బ్లాక్ మార్కెట్లో సిలిండర్లను అధిక ధరకు అమ్ముతూ సిలిండర్లను కృత్రిమ కొరత ను సృష్టించి గ్యాస్ వినియోగదారులను త్రీవ ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయంపై గతంలో జిల్లా సివిల్ సప్లై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన మామూళ్ల మత్తులో వారు డోర్ డెలివరీ కాంట్రాక్టర్‌పై ఏలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు స్పందించకపోతే గ్యాస్ వినియోగదారుల నుండి జిల్లా రాష్ట్ర అధికారులకు నేరుగా, చరవాణిలో ఫిర్యాదు చేస్తామని సోమయ్య హెచ్చరించారు.

## కస్తూర్బా పాఠశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు...

### - చేసిన లీగల్ టీమ్ సభ్యులు

మోత్కూరు, జూలై 28 (వార్తా వేదిక సూర్య): మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం సోమవారం నాడు ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్‌లో భాగంగా లీగల్ టీమ్ సభ్యులు కోక సబిత, కానుగంటి శ్రీశైలం, బత్తుల గణేష్ లు కలిసి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంఛార్జి రమ్య సమక్షంలో విద్యార్థులకు విద్యాహక్కు చట్టం, గృహహింస నిరోధక చట్టం,





బాల్య వివాహాలు, మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, చెడు వ్యసనాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.. అదేవిధంగా విద్యార్థులకు కల్పించే భోజన సదుపాయాన్ని, విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకి న్యాయ సేవా అధికార సంస్థ ఉపయోగం, వినియోగం, సమస్యలు ఉంటే లీగల్ టీమ్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సుజాత, రమ్య, గాంధీలక్ష్మి, జ్యోతి, శ్రీదేవి, ప్రియాంక, మహేశ్వరి, లక్ష్మీదేవి, లక్ష్మిబాయి, వసుంధర, మౌనిక, పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

### సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

# గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు

### బొట్ల సంపత్ సౌజన్యంతో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ





మోటకొండూరు, జూలై 28 (వార్తా వేదిక సూర్య): ప్రస్తుత సమాజంలో మారుతున్న ప్రజల జీవన స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని మారుమూలగ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలకు వారు ఈ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రోజువారి పౌష్టిక సమతుల్య ఆహార నియమాలను మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ ఆధ్వర్యంలో సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ ఎమరాల్డ్ అధ్యక్షులు బొట్ల సంపత్ సౌజన్యంతో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డైరెక్టర్ నిహారిక గారు మాట్లాడుతూ గంట సమయం పాటు గర్భిణీలకు కౌన్సెలింగ్ ఇస్తూ కడుపులో బిడ్డ పరిపూర్ణంగా ఎదగడానికి రోజువారి కార్యక్రమంలో భాగంగా వారు పాటించవలసిన వ్యాయామాలు యోగ ఆసనాలను నేర్పిస్తూ గర్భిణీ మహిళలు ప్రారంభం నుండి ఏలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా వైద్యుల సలహా పాటిస్తూ పౌష్టికమైన సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ కాలానుగుణంగా వచ్చే ఫలాలను తీసుకుంటూ కడుపులో బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు తోడ్పడాలని సూచించారు అదేవిధంగా శీతల పానీయాలు సోషల్ మీడియా పలు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ మంచిని మాత్రమే స్వీకరిస్తూ ప్రశాంత వాతావరణంలో గడపాలని సూచించారు సరైన ఆహారం సమయానికి నిద్రతో పాటు ఒత్తిడి లేని మానసిక ప్రశాంతతను అలవర్చుకోవడం ద్వారా 9 నెలల కాలంలో బిడ్డ పరిపూర్ణ ఎదుగుదలను కృషి చేస్తూ ప్రసవానంతరం కూడా శిశువును ఏ విధంగా చూసుకోవాలో సూచించారు. పుట్టబోయే బిడ్డ మానసిక స్థితి శారీరక ఎదుగుదల జాగ్రత్తల వల్ల పరిపూర్ణంగా పొందవచ్చు అన్నారు.

డాక్టర్ విజయ్ మాట్లాడుతూ నెల నెల డాక్టర్ల పర్యవేక్షణతో మందుల వాడకంతో వాడకంతో పాటు నిరంత వ్యాయామం మానసిక ప్రశాంతత అలవర్చుకోవాలని కోరుతూ ఈ రకమైన అవగాహన సదస్సు నిర్వహించడం ఎంతో ఉపయోగకరంగా మరియు సంతోషంగా ఉందన్నారు సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు. సంఘమిత్ర వ్యవస్థాపకులు బొట్ల సంపత్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మరింత విస్తరిస్తామని ఇందుకు సహకరించిన వైద్య బృందానికి అన్ని గ్రామాల ఆశా వర్కర్లకు సంఘమిత్ర సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది గ్రామ ప్రముఖులు మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ రామస్వామి సంఘమిత్ర సభ్యులు భూమండల బంగారి రేగు రమేష్ భూమన్న శివకుమార్ పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడు

### - బండమీది కిరణ్ బిజెపి నాయకులు

సంస్థాన్ నారాయణపురం, జూలై 28 (వార్తా వేదిక సూర్య): ఆర్థిక స్తోమత లేక జీవనం సాగిస్తున్న బడుగు బలహీన వర్గాల బ్రతుకులను చూసి మనసు చలించిపోయి ఏదైనా సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్న వ్యక్తి పుట్టపాక గ్రామంలో జన్మించిన బండమీది కిరణ్ చిన్నప్పటినుండే సమాజ సేవ చేయాలని ఆలోచనతో నడిచేవారు గ్రామంలో ఎవరికైనా ఎదురైన సమస్యలతో బాధపడుతుంటే వారికి సహాయం చేయాలని అనుకొని తన కష్టార్జితంలో నిరుపేదలకు పంచుతూ ఉండేవారు. తనదైన శైలిలో గ్రామంలో యువకులను చైతన్య పరుస్తూ విద్యతో పాటు ఉపాధి కల్పన కల్పించాలని నిర్ణయం తీసుకొని గ్రామాలలో సమస్యల పైన శ్రమదానం హెల్త్ క్యాంపులో వృద్ధులకు ఆసరాగా నిలుస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు గాంచిన వ్యక్తిగా బండ మీద కిరణ్ . రాజకీయ సమస్యలతో పరిష్కార మార్గమని పెంచుకొని బీజేఎం వై యువజన నాయకునిగా సేవలు చేస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టాలను కన్నీళ్లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందున్న వ్యక్తి బండమీది కిరణ్ అంచలంచలుగా రాజకీయ భవిష్యత్తుతోనే భారతీయ జనతా పార్టీలో రెండుసార్లు మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మహా వ్యక్తి భవిష్యత్తులో ఉన్నత స్థాయి పదవులు ఆశించాలని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఆపదలో ఉన్న ప్రతివారు అన్నా అని వస్తే తక్షణంగా పరిష్కార మార్గాన్ని చూపి వారికి వారి కుటుంబానికి మనో ధైర్యం కోల్పోకుండా దారి చూపుతూ ముందుకు సాగుతున్న వ్యక్తి రానున్న రోజులలో యువతరానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం వస్తే మొదటి వరుసలో



భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఎన్నికలలో పోటీ చేసే అవకాశం ఉందని అభిప్రాయ పడుతున్నారు కులాలకు అతీతంగా సహకరిస్తూ అభివృద్ధికి మంచి మార్గాన్ని చూపే నాయకునిగా నేటి తరానికి కావలసిన రాజకీయవేతగా అన్యాయాలు అక్రమాలను ఎదిరించి ముందుండి పోరాడే వ్యక్తిగా శ్రమించి పనిచేసే వారికి సరైన ఫలితాన్ని దక్కించాలని వారికి తోబుట్టుగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి బండమీది కిరణ్ చదువు కోసం ఇతర ప్రాంతాలకు వెళుతున్న వారికి అండగా ఉంటూ తన సామర్థ్యం కలిగినంత మేరకు విద్యార్థులకు అండగా ఉంటూ నిలవడం జరుగుతుందన్నారు.





# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, జూలై 28 (వార్తా వేదిక సూర్య): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అంతమ్మగూడెం, దోతి గూడెం, జీబ్లక్ పల్లి, కనుముకుల, ధంతూరు వంకమామిడి, ధర్మారెడ్డి పల్లి, గ్రామాల్లో హెచ్ఎండిఏ నిధులు రెండు కోట్ల 61 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి జిల్లాకు హెచ్ఎండిఏ నిదులు 56 కోట్లు మంజూరు చేశారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలోనే పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం ఇవ్వడం చారిత్రాత్మక విషయమని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, వాటిని సకాలంలో ఇల్లు పూర్తి పూర్తి చేసుకోవాలని సూచించారు. ఫిలాయిపల్లి కాలువ భునాది గాని, ధర్మ రెడ్డిపల్లి కాలువ పనులను ఆధునికరించి రైతులకు సాగునీటిని అందించి బీడు భూములను చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలను పూర్తి చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత ల వ కుమార్ , డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి , పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు తడక వెంకటేష్ , మర్రి నర్సింహారెడ్డి,తడక రమేష్, కొట్టం కరుణాకర్ రెడ్డి , గోరంటి శ్రీనివాస్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి , సుర్వి వెంకటేష్ , మర్రి రాజిరెడ్డి , నాయకులు ఫకీరు మల్లారెడ్డి , ఉప్పునూతల వెంకటేష్ , కాసుల అంజయ్య,అని రెడ్డి జగన్ రెడ్డి , ఫకీర్ నర్సిరెడ్డి, బండారు ప్రకాశ్ రెడ్డి, గునిగంటి రమేష్, మాకొలు శ్రీనివాస్, ఈదయ్య, తోట బాబు, గోరుగంటి రవీందర్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## గుండ్రాంపల్లిలో గీతా కార్మికునికి గాయాలు

చిట్యాల, జూలై 28 (వార్తా వేదిక సూర్య): చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కల్లుగీత కార్మికుడు అనంతులు మల్లేశం గౌడ్ రోజున అనగా 8.00 గంటలకు రోజు వారి గా తాటి చెట్టు ఎక్కి కల్లు తీయుచుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు అయినాయి ఇట్టి ప్రమాదం లో వారి తృంటి ఎముక విరిగి కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందు తున్నాడు గాయం కారణంగా వృత్తి నే నమ్ముకున్న అతని కుటుంబం వీదిన పడింది కావున ఇతని కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా న్యాయం చేయాలనీ గుండ్రాంపల్లి కల్లు గీతా కార్మిక సంఘము అధ్యక్షులు బోడిగె అంజయ్య గౌడ్ సంఘము తరుపున ప్రభుత్వం ను డిమాండ్ చేయడం జరిగింది నిత్యం ప్రమాదం అంచున తమ జీవనోపాధిని కొనసాగిస్తున్న కల్లుగీత కార్మికుల పట్ల ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపెట్టకపోవడం వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని వృత్తి లో ప్రమాదాలను నివారించడానికి సేఫ్టీ మోకులను ఇవ్వాలని అందరికీ అందించి ఉంటే వృత్తి లో ప్రమాదాలు తగ్గేవని ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ తక్షణమే సేఫ్టీమోకులను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## డిండి మండల అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులుగా పేరుమళ్ల అనిల్ కుమార్

దేవరకొండ, జూలై 28 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 1033/77 రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం నల్గొండ జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్ పిలుపు మేరకు దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్ర ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి



నల్గొండ జిల్లా కార్యదర్శి సలికినేని జీవ ఆధ్వర్యంలో డిండి (గుండ్లపల్లి)మండలం గోన బోయినపల్లి గ్రామానికి చెందిన పేరుమళ్ల అనిల్ కుమార్‌ని డిండి (గుండ్లపల్లి) మండలం అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులుగా ఉత్తర్వులు జారీ చేసి నియమాక పత్రం అందించారు ఈ సందర్భంగ అనిల్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అంబేద్కర్ యువజన సంఘం డిండి (గుండ్లపల్లి) మండలం ఉపాధ్యక్షులుగా నియమించిన జిల్లా నియోజకవర్గ కమిటీకి ధన్యవాదాలు అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎర్ర యాదయ్య దున్న సైదులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ

## కుమ్మక్కయ్యాయి..

### అందుకే ఈ రెండు పార్టీలు బిఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నాయి.

### తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నల్లగొండ, జూలై 28 (వార్తా వేదిక సూర్య): నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న



తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి,కాంగ్రెస్ పార్టీకి చెంప పెట్టులా ఫలితాలు ఉండాలి,ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ కు శ్రీరామరక్ష అన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు అయ్యాయి అందుకే ఈ రెండు పార్టీలు బి ఆర్ ఎస్ ను టార్గెట్ చేస్తున్నాయి. సీఎం రమేష్ అనేటోడు ఓ బ్రోకర్ వాడు కె టి ఆర్ పై అడ్డగోలుగా మాట్లాడుతుండు, వాడు ఎక్కడ కనిపిడితే అక్కడ బడితే పూజ చేస్తాం, కె టి ఆర్ పై కేసీఆర్ ఫ్యామిలీ పై ఎవ్వరు మాట్లాడినా ఊరుకునేది లేదు. కేసీఆర్ ఉన్నన్ని రోజులు తెలంగాణ వ్యతిరేకులు ఒక్కడు కూడా మాట్లాడలేదు. బి ఆర్ ఎస్ అధికారం పోగానే తెలంగాణ వ్యతిరేకులు, బ్రోకర్లు ,దందా లు చేసేటోళ్లు అంతా ఒక్కటై తెలంగాణ ఆత్మ పై, ముఖచిత్రం పై దాడి చేస్తున్నారు. తెలంగాణ ఆగం అయ్యేలా కుట్రలు చేస్తున్నారు అన్నారు.






### లోకసాని మోహన్ రెడ్డి భౌతిక గాయాన్ని నివాళులర్పించిన
## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**దేవరకొండ, జూలై 28 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి తండ్రి లోకసాని మోహన్ రెడ్డి స్వర్గస్థులైనారు. సోమవారం నాడు వారి స్వగ్రామం కొమ్మేపల్లికి వెళ్లి న తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మోహన్ రెడ్డి భౌతికదేహానికి నివాళులు అర్పించి , వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ మాజీ ఛైర్మన్ అలంపల్లి నర్సింహా, సీనియర్ నేత దేవేందర్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

### లోకసాని మోహన్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన
### పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ, జూలై 28 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ మండలంలోని కొమ్మే పల్లి గ్రామానికి చెందిన దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి తండ్రి మోహన్ రెడ్డి అనారోగ్యంతో మరణించారు. వారి స్వగ్రామంలో



మోహన్ రెడ్డి మృతదేహానికి పూలమాల చేసి నివాళులు అర్పించిన పీసీసీ సభ్యులు పిఎసిఎస్ ఛైర్మెన్ డా దూదిపాల వేణుధర్ రెడ్డి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పెట్టిశెట్టి సుధాకర్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, వంగల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లాలు నాయక్, సుక్య,యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కొర్ర నాగరాజ్ నాయక్ నాయకులు సురేష్, సయ్యద్ మెయిన్ పాషా, తదితరులు పాల్గొన్నారు



**దేవరకొండ, జూలై 28 (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజవర్గం ప్రాంతంలో గిరిజనులు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ వినతి పత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కంబాలపల్లి ఆనందం

### 7వ ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న
## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్


**దేవరకొండ, జూలై 28 (వార్తా వేదిక సూర్య):** హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ సమీపంలోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్ లో సోమవారం నాడు రాష్ట్ర



ఎస్టీ, ఎస్సీ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి ,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క ఆధ్వర్యంలో నిర్వహించిన 7వ ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్




సమావేశంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. ఈ సమావేశంలో రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్,ఆదివాసి గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, గిరిజన శాఖ కార్యదర్శి శరత్, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బారీగా చేరికలు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన దేవరకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం
- బిఆర్ఎస్ పార్టీ హయాంలో వచ్చిన నిధులకు మరోసారి శంకుస్థాపన
- ఆరు గ్యారంటీ లు అమలు చేయరు కానీ ప్రజా ధనాన్ని ఇలా లూటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు
- దేవరకొండలో కోటి రూపాయల ప్రజా ధనం వృధా
- కాంగ్రెస్ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదు.
- ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కోపంగా ఉన్నారు.
- ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.
- ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని గుర్తు చేయాలి.
- కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి మోసం చేసినందుకు తగిన గుణపాఠం చెప్పాలి
- బిఆర్ఎస్ పార్టి నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జూలై 28 (వార్తా వేదిక సూర్య):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి అని బిఆర్ఎస్ పార్టి నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలంలోని చింతచెట్టు తండా, వడ్త్యా తండా, జేత్య తండా,పుల్ సింగ్ తండాలకు చెందిన 200మంది యువకులు,రైతులు, మహిళలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టిలో చేరిన వారికి మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన దేవరకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం అని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ హయాంలో వచ్చిన నిధులకు మరోసారి శంకుస్థాపన చేశారు అని ఆయన పేర్కొన్నారు.ఆరు గ్యారంటీ లు అమలు చేయరు కానీ ప్రజా ధనాన్ని ఇలా లూటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు అని ఆయన అన్నారు.దేవరకొండలో కోటి రూపాయల ప్రజా ధనం వృధా చేశారు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదు అని ఆయన తెలిపారు.ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కోపంగా ఉన్నారు అని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని గుర్తు చేయాలి అని కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి మోసం చేసినందుకు తగిన గుణపాఠం చెప్పాలి కోరారు.సంక్షేమంలో స్వర్ణయుగంలాగా కేసీఆర్ పాలన సాగింది అని ఆయన గుర్తు చేశారు.73 వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేసిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని తెలిపారు.ఏ కారణం చేత రైతు చనిపోయినా ఆ కుటుంబం రోడ్డున పడొద్దని ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 5 లక్షల రూపాయలతో రైతుబీమాను అమలు చేశారు అని ఆయన అన్నారు .200 వృద్ధాప్య పింఛన్ ను 2 వేలకు, 500 వికలాంగుల పెన్షన్ ను 6000 కు పెంచారు.తెలంగాణ ఏర్పడే నాటికి వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే 12వ స్థానంలో ఉన్న తెలంగాణను పంజాబ్, హర్యానాను వెనక్కి నెట్టి 2022 నాటికి దేశంలోనే నంబర్ వన్ గా నిలబెట్టిన నాయకుడు కేసీఆర్.ఒక్క వ్యవసాయంలోనే కాదు తలసరి ఆదాయంలోనూ తెలంగాణ నంబర్ వన్.2014లో తలసరి ఆదాయంలో భారత దేశంలో తెలంగాణ ర్యాంకు 14. 2022 నాటికి తలసరి ఆదాయంలో భారత దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ ఎదిగింది. రాష్ట్రంగా ఏర్పడే నాటికి లక్షా 12 వేల రూపాయలుగా ఉన్న తెలంగాణ తలసరి ఆదాయం 2022 నాటికి మూడు లక్షల 57 వేల రూపాయలకు పెరిగిందంటే కేసీఆర్ నాయకత్వ సత్తా నే కారణం.తెలంగాణలో కేవలం ఐదు మెడికల్ కాలేజీలు ఉంటే కేసీఆర్ గారు 33 మెడికల్ కాలేజీలను ప్రారంభించారు. 200 గురుకుల పాఠశాలను 1022కు పెంచారు అని ఆయన తెలిపారు.దేశంలో 150 మెడికల్ కాలేజీలు ప్రారంభించిన మోడీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదు అని ఆయన అన్నారు.ఐఐటీ, ఐఐఎం, ఎన్ఐటీల తోపాటు ప్రతిష్టాత్మకమైన ఏ కేంద్ర విద్యాసంస్థలను కూడా మోడీ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పాటు చేయలేదు అని ఆయన గుర్తు చేశారు.ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా కేసీఆర్ గారు తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో అన్ని రంగాల్లో సమగ్ర, సమతుల్య, సమీకృత, సమ్మిళిత అభివృద్ధిని సాధించారు.ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది.కాంగ్రెస్ చేసినట్టు ఒక్క ప్రాజెక్టునే 40 సంవత్సరాల పాటు కట్టకుండా ఒక తపస్సు లాగా దీక్ష, నిబద్ధతతో నాలుగేళ్లలోనే ప్రపంచంలోని అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ పూర్తిచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టును బద్నామ్ చేశాక నోటికి వచ్చిన వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టారు అని ఆయన గుర్తు చేశారు.మొదటి సంవత్సరమే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ రెచ్చగొట్టారు. ఊర్లలోకి పంపించి వృద్ధులు రైతులను మభ్యపెట్టారు. కేసీఆర్ ఇచ్చిన దానికంటే ఎక్కువ ఇస్తామని ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించారు. మోసం చేసి అధికారంలోకి వచ్చారు. కుట్ర పూరితంగా తెలంగాణ ప్రజల మనసులో ఖరాబ్ చేశారు అని ఆయన తెలిపారు.20 నెలల నుంచి తెలంగాణ ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 50 వేల రూపాయలు బాకీ ఉంది. ఏడు లక్షల తులాల బంగారం బాకీ ఉంది అని ఆయన తెలిపారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకుడైన అధికారులైనా ప్రజా తీర్పుకు భయపడతారు, అందుకే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులను గెలిపించుకోవాలని కోరారు.గోదావరి నీళ్లను ఎత్తుకుపోయే కుట్రలను ప్రజలకు వివరిస్తూనే బీఆర్ఎస్ మీద జరుగుతున్న దాడిని ఎండగట్టాలి అని ఆయన అన్నారు. పార్టిలో చేరిన వారు యువ నాయకులు నేనావత్ దేవేందర్,మాజీ సర్పంచ్ భద్రు నాయక్,మాజీ ఉప సర్పంచ్ భాగ్యమ్మ, పిఎసిఎస్ డైరెక్టర్ లక్ష్మీపతి, రమావత్ శివ,తదితరులు పార్టిలో చేరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమావత్ దశ్రు నాయక్, రైతు బంధు మాజీ అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులిసిరం, పెద్దిశెట్టి సత్యం,మాజీ సర్పంచులు పేట రమేష్, బలరాం,పురుషోత్తం నాయక్,తదితరులు పాల్గొన్నారు

# గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

**నిరుద్యోగ యువతకు ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి.**

**ఆనగంటి వెంకటేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**నల్లగొండ,జూలై 28 (వార్తా వేదిక సూర్య):**
విద్యార్థులు,యువత గంజాయికి,డ్రగ్స్‌కి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,గంజాయి డ్రగ్స్ నిర్మూలనకై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ యువతకి పిలుపునిచ్చారు. సోమవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) నల్లగొండ జిల్లా కమిటి అధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం, ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్‌ను నిషేదించాలని, జిల్లా లో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకుంది, ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్న అంబెద్కర్, మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాలకు రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మరియు బృందం సభ్యులు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. సందర్భంగా ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజి & కాకతీయ డిగ్రీ కళాశాల దగ్గర జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ అనేకమంది విద్యార్థులు యువత గంజాయికి డ్రగ్స్ కు బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని అన్నారు. దేశ భవిష్యత్, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది.దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు ,నైపుణ్యం అవసరం. దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతం. మార్పు రావాల్సింది యువతలో, మార్పు తేవాల్సింది కూడా యువతే.దురదృష్టవశాత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను ,శక్తిసామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారు గంజాయి,డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతున్నది. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే



గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలని అన్నారు.మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నా, డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలి. అదేవిధంగా అక్రమ రవాణాను అడ్డుకోవాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసి కట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమివేయడం సాధ్యం అవుతుందని, డివైఎఫ్ఐ నిర్వహించే కార్యక్రమాల్లో విద్యార్థులు,యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిషేధించి యువత ప్రాణాలను కాపాడాలన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్న స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని అమలు



చేయాలని అన్నారు. ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతోనే యువత చెడు మార్గంలో పయాణిస్తున్నారని ప్రభుత్వాలు సరైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం రవి నాయక్, మల్లం మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్ యాత్ర సభ్యులు పుల్లెంల శ్రీకర్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, వడ్డగాని మహేష్, పాలాది కార్తీక్, కండే యాదగిరి, రాజేష్, సాయి తేజ, సుకుమార్, కిరణ్, రవి, రాజు, నాగేశ్వరరావు, రఫి, నాగయ్య, శివ,ఆంజనేయులు, వేణుతదితరులు పాల్గొన్నారు.

# సాగు నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించాలి

**స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే చేపట్టాలి**

**భూతులు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టండి.**

**జూలకంటి రంగారెడ్డి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్**

**నల్లగొండ, జూలై 28 (వార్తా వేదిక సూర్య):**
ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం మానుకొని రాష్ట్ర అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెట్టాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో పాల్గొన్న ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న పార్టీలతో పాటు ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు బూతు పురాణం సాగిస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా గాలికి వదిలేసి వ్యక్తిగత దూషణలకు దిగడం సిగ్గుచేటు అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రధానంగా అభివృద్ధి, సంక్షేమం అమలు కోసం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.




పాలకులు ప్రతిపక్షల పార్టీల నాయకుల తీరును చూస్తే ప్రజల అసహ్యంచుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితిలో అనేక ఇబ్బందులలో ప్రజలు ఉన్నారని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు సాగు నుండి విడుదల చేసేందుకు షెడ్యూల్ ను ప్రకటించాలన్నారు. నిరంతరంగా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు బ్యాంకు రుణాలు, రుణమాఫీ వెంటనే చేపట్టాలని పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆరులైన వారందరికీ కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన ప్రకారం పెన్షన్ పెంచి ఇవ్వాలని కోరారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని పెండింగ్ ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు వ్యవసాయ ప్రణాళికను ప్రకటించాలన్నారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. కాలయాపన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో పాలకులు లేకపోవడం వల్ల గ్రామాల అభివృద్ధి కొంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సయ్యద్ హాశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతితో మనస్సుకు మనశ్శాంతి : ఇన్చార్జి ఎంపీడీవో షాకీర్ ఆలీ

**పెద్ద శంకరంపేట, జూలై 28(వార్త వేదిక సూర్య):**
మండల పరిధిలోని బూర్గుపల్లితో పాటు పెద్దశంకరంపేటలోని నర్సరీలను ఇంఛార్జి ఎంపీడీఓ షాకీర్అలీ సోమవారం పరిశీలించారు. వనమహోత్సవంలో భాగంగా ఆయా గ్రామాలలో నాటే మొక్కలను పరిశీలించి, గుర్తించిన స్థలాల్లో మొక్కలు నాటాలని, ప్రతీ ఇంటికి మొక్కలను పంపిణీ చేయాలని గ్రామకార్యదర్శులకు, ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. అనంతరం మొక్కలు నాటేందుకు గుంతలు తీసే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సంతోష్ కుమార్. గ్రామకార్యదర్శులు పాషా, వెంకటరాములు, ఈసీ నవాజుద్దిన్, టిఎలు మోహన్ తదితరులున్నారు.








## అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ

జూలై 28 (వార్త వేదిక సూర్య): తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని రిజిస్టర్లను, చిన్నపిల్లలకు అందజేసే కోడి గుడ్లను, బియ్యాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పీహెచ్సీ సబ్ సెంటర్ను, ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తునికి సులోచన, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు

## నేడు యాదాద్రి జిల్లాలో పర్యటించనున్న మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్

చౌటుప్పల్, జూలై 28 (వార్త వేదిక సూర్య):
జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



లు నేడు యాదాద్రి భువనగిరి జిల్లాలో సుడిగాలి పర్యటన చేసున్నారు. ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ఏర్పాటు చేశారు. బుధవారం పోచంపల్లి పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో మధ్యాహ్నం 3 గంటలకు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తారు. అనంతరం నాలుగు గంటలకు ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్లో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేయడంతో పాటు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేయనున్నారని ఎమ్మెల్యేలు వివరించారు.

## రాష్ట్రస్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్ క్రీడాకారులను అభినందించిన సీఐ

యాదాద్రి భువనగిరి,జూలై 28 (వార్త వేదిక సూర్య):
హైదరాబాద్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్ నిర్వహించడం జరిగింది ఈ ఒక పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన




క్రీడాకారులు గోల్డ్ సిల్వర్ మరియు బ్రాండ్స్ మెడల్ సాధించారు. ఈ యొక్క క్రీడాకారులను ఈరోజు భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లోని పట్టణ సిఐ గారు మరియు పట్టణ ఎస్సై అభినందించారు కోచ్లు ఎరుపుల శివప్రసాద్ గుర్రం రాధా పాల్గొన్నారు. గోల్డ్ మెయిల్ సాధించిన తైక్వాండో క్రీడాకారులు 1 ఎరుపుల నిహాల్ తేజ్ 2 ఆద్యన్ శివక్ 3 తంగిరాల లోకా ఆదిత్య 4 మారబోయిన యశ్వంత్ 5 సన్నిధి ప్రకాష్ 6 మదీనా ఫాతిమా7 ఎడవల్లి అమృత8 ధర్మ తేజ 9 రిషిత 10 విగ్నేష్ 11 రిష్విక్ 12 గోల్డ్ మెడల్ సాధించిన టైక్వాండో క్రీడాకారులు 11 రవీందర్ సింగ్ 12 ఠాకూర్ నర్సింగ్ 13 హన్సిని సాయి14 రుచికా రెడ్డి 15 నవదీప్ తేజ్ 16 నిత్యశ్రీ 17 హర్షత్ 18 భగత్ 19 జ్ఞాన దీప్ 20 యశస్వి 21 ధ్రువన్ 22 రిత్విక సాధించిన తైక్వాండో క్రీడాకారులు సిల్వర్ మెడల్ సాధించిన టైక్వాండో క్రీడాకారులు 1తుపాకుల అక్షిత్ 2 మనోహర్ సింగ్ 3 వర్షిత్ రెడ్డి 4 జస్వంత్ 5 వైష్ణవి 6 దిండిమా 7 విక్షిత్ రెడ్డి.బి

## రైతులను నిలువుదోపిడీ చేస్తున్న పర్టిలైజర్ షాప్స్‌పై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం ఇచ్చిన నేషనల్ కాంగ్రెస్ పార్టీ, జన సమితి పార్టీ, నాయకులు**



చెన్నూర్, జూలై 28 (వార్త వేదిక సూర్య): రైతులను నిలువు దోపిడీ చేస్తున్న పర్టిలైజర్ షాప్స్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని, మంచిర్యాల జిల్లా వ్యవసాయశాఖ అధికారికి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ జన సమితి పార్టీల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. చెన్నూర్ నియోజకవర్గం లోని ఫర్టిలైజర్ షాప్స్ మరియు డిసిఎం ఎస్ షాప్స్ యాజమాన్యలు యూరియా, డిఏ పి ఎరువులను అధిక రేట్ల కు అమ్ముతు పెద రైతులను నిలువు దోపిడీ చేస్తూన్నారని, తక్షణమే రైతులను నిలువుదోపిడీ చేస్తున్న చెన్నూర్ నియోజకవర్గం లోని ఫర్టిలైజర్, అలాగే డి సి ఎం ఎస్ షాప్స్ పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని యెడల నియోజకవర్గంలోని అన్ని షాప్‌ల ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసమితి పార్టీ నాయకులు బచ్చలి ప్రవీణ్

# దొంగతనం కేసులో 24 గంటల్లో దొంగలను పట్టుకున్న చౌటుప్పల్ పోలీసులు

- ముగ్గురు నిందితులు అరెస్ట్, పరారీలో మరో నిందితుడు
- గతంలో కూడా నకిలీ బంగారం, నకిలీ నోట్ల కేసులో నిందితులు అరెస్ట్
- నిందితుల నుంచి రూ. 4 లక్షల నగదు, 5 గ్రాముల బంగారం బిస్కెట్, వాహనం, మొబైల్ ఫోన్లు స్వాధీనం

చౌటుప్పల్, జూలై 28 (వార్త వేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని చినకొండూర్ రోడ్ లోని మసీదు వద్ద కారులో పెట్టిన రూ. 4 లక్షల నగదును దొంగిలించిన దొంగల ముఠాను 24 గంటల్లో చౌటుప్పల పోలీసులు చేదించారు. నిందితులను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి చోరీ చేసిన 4 లక్షల రూపాయల నగదును, 5 గ్రాముల బంగారం బంగారం బిస్కెట్ ను, సెల్ ఫోన్లు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో మసీదు వద్ద వీరగంధం శ్రీనివాస్ తన కారులో ఉంచిన రూ. 4 లక్షల నగదును దుండగుడు శివ



అలియాస్ పుల్లారావు అపహరించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఏసీబీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా సోమవారం ఉదయం ధర్మోజిగూడ గ్రామం క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తనిఖీల్లో ముగ్గురు నిందితులు పట్టుబడ్డారు. నిందితులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా మాచర్ల నెహ్రూ నగర్ కు చెందిన వేముల పుల్లారావు అలియాస్ శివ (38), కర్నూలు జిల్లా కల్లూరు మండలం లోని శరీన్ నగర్కు చెందిన కర్వాల సునీల్ కుమార్ (45), పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం చంద్రపాలెం కు చెందిన మిద్దె జగదీష్ బాబు (46) పట్టుబడగా మరో నిందితుడు బతుల సాంబ శివారావు పరారీలో ఉన్నాడు. వారి వద్ద నుండి రూ. 4 లక్షల నగదు, 5 గ్రాముల బంగారు బిస్కెట్, మొబైల్స్, మొబైల్ నంబర్లు, అద్దెకు తీసుకున్న వాహనం, ఇతర పరికరాలు స్వాధీనం చేసుకొని నిందితులను విచారించగా తమ నేరాన్ని అంగీకరించినట్లుగా తెలిపారు. నిందితులు గతంలోనూ నకిలీ నోట్ల చెలామని, నకిలీ బంగారం కేసులలో అరెస్ట్ అయినట్టుగా విచారణలో వెల్లడైందని, ఈ కేసును పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి త్వరలో చార్జ్షీట్ దాఖలు చేస్తామని చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు. కాగా కేసును వేగవంతంగా చేదించిన ఇన్స్పెక్టర్ ను, ఇతర పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

# అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

- ఖాళీ ప్లాట్లు, మురుగుకాల్వల ద్వారా ఇళ్లల్లోకి పాములు
- భయంతో వణికిపోతున్న పిల్లల తల్లిదండ్రులు
- ఖాళీ ప్లాట్లలో కంప చెట్లు తొలగించి, మురుగు కాలువల్లో పాములు సంచరించకుండా తగు చర్యలు తీసుకోవాలి





సంస్థాన్ నారాయణపురం, జూలై 28 (వార్త వేదిక సూర్య):
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రమైన సర్వేల్ గ్రామ పంచాయితీ పరిధిలో ఖాళీగా ఉన్న ఇంటి స్థలా లో గుబురుగా కంపచెట్లు పెరిగి పోవడంతో కంప చెట్ల నీడను, మురుగు. కాలువలను ఆవాసాలుగా చేసుకుని విష సర్పాలు, క్రిమి కీటకాలు, పందులు, వీధి కుక్కలు నిచ్చలవిడిగా సంచరిస్తుండడంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా విష సర్పాలు కంపచెట్ల నీడన ఆవాసాలుగా చేసుకుని, మురుగు కాలువల ద్వారా నివాస గృహాల్లోకి ప్రవేశించడంతో నివాస గృహాల్లో ఉండే చంటి పిల్లల ప్రాణాలకు భద్రత కరువవుతుందని, గ్రామ పంచాయితీ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఏ మాత్రం స్పందించడం లేదని, పిల్లల ప్రాణాలు పోయిన తర్వాత స్పందిస్తారా అంటూ చంటి పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. సమీపంలో మురుగు కాలువలు, ఎస్సి కాలనీ వరకు ఉన్న మురుగు కాలువలు, సమీపంలో, పక్కనే ఉన్న గురుకుల పాఠశాల, ఎస్సీ కాలనీ పాఠశాల సమీపంలో గల ఖాళీ స్థలాలు, మురుకి కాల్వలు, విష పురుగులు, విష సర్పాలు, పందులు, తేలు, కుక్కడల బెడద తీవ్రంగా ఉందని గ్రామ పంచాయితీ అధికారులకు చెప్పినప్పటికీ సరైన భద్రత చూపడం లేదని ఇంటి పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రమాదకరంగా ఉన్న ఖాళీ ప్లాట్ల మురుగు కాలువలు, పందుల బెడద, కుక్కల బెడద, కోతుల బెడద పై ఎందుకు చూపడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నివాస గృహాలకు ప్రతి రోజు కుళాయిల ద్వారా అందిం చవలసిన మిషన్ భగీరథ నీరు కూడా కనీసం 20 రోజులకు ఒక్కసారి కూడా సరఫరా కావడం లేదని పలువురు గ్రామ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందజేయాలి

**- కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**

**ఇందిరమ్మ కమిటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులను అందజేయాలి**

**10ఏళ్లల్లో ఒక్క ఇల్లు, రేషన్ కార్డు. ఇవ్వని బిఆర్ఎస్, ప్రభుత్వం**

**మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**



మహేశ్వరం, జూలై 28 (వార్త వేదిక సూర్య):
రేషన్ కార్డుల్లో పేర్ల సవరణలు, పుట్టిన పిల్లల పేర్ల నమోదుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డులను ఈరోజు నుంచి జారీ చేస్తున్నట్లు చెప్పారు.లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీలు ఇంటి ఇంటికి వెళ్లి ఇవ్వాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ప్రతీ ఒక్కరికీ నాణ్యమైన సన్నబియ్యం ఇవ్వటం జరుగుతుందని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికీ చేరేలా సోషల్ మీడియా, ప్రధాన మీడియాను వినియోగించి అర్హులకు, లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కేఎల్ఆర్.

10ఏళ్లల్లో కనీసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. లబ్దిదారులకు నేరుగా ఇంటికి వచ్చి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. లంచాలు ఏ ఒక్కరికీ ఇవ్వొద్దని లక్ష్మారెడ్డి, నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, ఏనుగు జంగారెడ్డి, శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,అందుగుల సత్యనారాయణ , విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలను తక్షణమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ భాస్కరరావు**

యాదాద్రి భువనగిరి, జూలై 28 (వార్త వేదిక సూర్య):
ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 81 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలసి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాల న్నారు. అందులో రెవిన్యూ శాఖ 59,జిల్లా పంచాయతీ శాఖ 9,జిల్లా సంక్షేమ శాఖ 3, మున్సిపాలిటీ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2,జిల్లా విద్యా శాఖ 2, సర్వే ల్యాండ్స్ , అటవీ శాఖ, విద్యుత్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, హౌసింగ్ పి.డి విజయ సింగ్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పూర్తికాని తుమ్మలూరు రోడ్డు

- బురదమయంగా మారిన రోడ్డు
- అవస్థలు పడుతున్న గ్రామస్తులు
- సమస్యల పరిష్కారం కోసం అడిషనల్ కలెక్టర్‌ని కలిసిన తుమ్మలూరు గ్రామ యువకులు.
- మూడు సంవత్సరాలు దాటినా పూర్తి కానీ తుమ్మలూరు గ్రామ రోడ్డు పనులు.

మహేశ్వరం, జూలై 28 (వార్త వేదిక సూర్య):
మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ ప్రజలకి రోడ్డు సమస్య గత మూడు సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతుంది. రోడ్డుకి సంబందించి కొత్తగా రోడ్డు వేయడానికి 2022 లో 14.20 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు పనులు నిలిపివేయడంతో గతంలోను గ్రామ యువకులు రోడ్డు పైన ధర్నా చేసి, సంబంధిత అధికారులకి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,కి, ఆర్ & బి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి గారికి, అలాగే తెలంగాణ ఆర్ & బి చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్, దృష్టికి తీసుకెళ్లి కాంట్రాక్టర్ పైన వత్తిడి తెప్పించి రోడ్డు పనులు పూర్తి చేయడం కోసం కృషి చేయటం జరిగింది.కానీ ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ రోడ్డు సమస్య ఇంకా పూర్తి కావడం లేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వలన ఇంకా దాదాపు 500 మీటర్స్ రోడ్డు పనులు పెండింగ్ లోనే వదిలేసారు. ఈ పెండింగ్ లో ఉన్న రోడ్డు పూర్తిగా గుంతలమయం అవ్వడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.సంబంధిత అధికారులకి, కాంట్రాక్టర్ కి, జిల్లా అధికారులతో మాట్లాడిన ఎలాంటి స్పందన లేకపోవడంతో ఈరోజు గ్రామ యువకులు యాదగిరి, తన మిత్ర బృందంతో కలిసి రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ ని కలవడం జరిగింది.

ఈ రోడ్డు వలన గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి వివరించి త్వరగా రోడ్డు సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేయాలనీ కోరడం జరిగింది. అలాగే గతంలో పూర్తి చేసి రోడ్డు పనులకి సంబందించి కూడా సేఫ్టీ గార్డ్స్, హెచ్చరిక బోర్డులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే ఆ పనులు కూడా పూర్తి చేయాలనీ కోరడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ గారు స్పందిస్తు సంబంధిత జిల్లా జిల్లా అధికారులతో మాట్లాడి రోడ్డు సమస్య వెంటనే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇవ్వటం జరిగింది.





తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో బయో సైన్స్ టీచర్ కోసం వినతి పాఠశాలలో ఉన్న సైన్స్ టీచర్‌ని బదిలీ చేసి మళ్ళీ తిరిగి భర్తీ చేయడం మరిచిన జిల్లా విద్యాశాఖ అధికారులు తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం సైన్స్ టీచర్ బదిలీ అవ్వడంతో ఆ టీచర్ పోస్ట్‌లో ఇంతవరకు ఎవరిని భర్తీ చేయలేదు. పాఠశాలలో సైన్స్ టీచర్ లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లితండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సైన్స్ టీచర్ కి సంబందించిన సమస్యని కూడా ఈరోజు గ్రామ యువకులు అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్,కి వివరించటం జరిగింది.

గత సంవత్సరం నవంబర్ నెలలో సైన్స్ టీచర్ ట్రాన్స్ఫర్ అయ్యారని అప్పటి నుండి ఆ టీచర్ పోస్ట్ కాళిగా ఉండటంతో పాఠశాల విద్యార్థుల సమస్యని అర్థం చేసుకున్న అడిషనల్ కలెక్టర్ గారు వెంటనే డి ఈ ఓ శశిందర్ రెడ్డి,తో మాట్లాడి డెప్యూటేషన్ పైన సైన్స్ టీచర్ ని తుమ్మలూరు పాఠశాలకి పంపించాల్సిందిగా ఆదేశించటం జరిగింది. కలెక్టరేట్ లో జరిగిన ప్రజావానిలో అడిషనల్ కలెక్టర్‌ని కలిసిన వారిలో గ్రామ యువకులు కటికెల యాదగిరి, గట్టగళ్ల. శ్రీను, కోమిడి.కళ్యాణ్ రెడ్డి, మహమ్మద్ అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.



## 'కింగ్‌డమ్'తో ఘన విజయం సాధిస్తా - విజయ్ దేవరకొండ


తెలుగులో రూపొందుతోన్న భారీ చిత్రాల్లో 'కింగ్‌డమ్' ఒకటి. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్స్ లో 'కింగ్‌డమ్' ట్రైలర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. విజయ్ దేవరకొండ ఖాతాలో మరో ఘన విజయం చేరనుందనే భరోసాను ఈ ట్రైలర్ ఇస్తోంది. 'కింగ్‌డమ్' ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, "గత సంవత్సర కాలంగా 'కింగ్‌డమ్' గురించి ఆలోచిస్తున్నాను. నాకు ఒక్కటే అనిపిస్తుంది. మన తిరుపతి ఏడుకొండల వెంకన్న స్వామి నా పక్కనుండి నడిపిస్తే.. చాలా పెద్దోడిని అయిపోతాను. ఎప్పటిలాగే ఈ సినిమాకి కూడా కోసం ప్రాణం పెట్టి పనిచేశాను. దర్శకుడు గౌతమ్, సంగీత దర్శకుడు అనిరుధ్, నిర్మాత నాగవంశీ గారు, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే అందరూ కూడా ప్రాణం పెట్టి పనిచేశారు. ఇప్పటికీ పనిచేస్తూనే ఉన్నారు. ఆ వెంకన్న స్వామి దయ, మీ అందరి ఆశీస్సులు ఉంటే.. ఈ సినిమాతో ఘన విజయం సాధిస్తాను. జూలై 31న థియేటర్లలో కలుద్దాం." అన్నారు.

నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "ఈ 'కింగ్‌డమ్' సినిమా మా రెండున్నరేళ్ల కష్టం. నేను, గౌతమ్ 2018లో జెర్సీ సినిమా చేసి జాతీయ అవార్డు అందుకున్నాం. ఆ తర్వాత గౌతమ్ ఐదేళ్ళ నుంచి కష్టపడి రాసిన కథ ఇది. రెండున్నరేళ్ల నుంచి ప్రొడక్షన్ లో ఉంది. తెలుగు ప్రేక్షకులకు ఒక కొత్త రకమైన యాక్షన్ గ్యాంగ్ స్టర్ సినిమాని చూపించబోతున్నాము. మీరు ట్రైలర్ లో చూసింది శాంపిల్ మాత్రమే. విజయ్ దేవరకొండ గారి అభిమానులు గత నాలుగైదు సంవత్సరాలలో ఏం మిస్ అయ్యారో.. ఆ ఇంటెన్సిటీ ఈ సినిమాలో ఖచ్చితంగా కనిపిస్తుంది.

అర్జున్ రెడ్డి సినిమాలో విజయ్ గారి కళ్ళలో ఏ ఇంటెన్సిటీ చూశారో.. అది ఇందులో ఉంటుంది. విజయ్ గారి కోసం నేను, గౌతమ్ 100 శాతం ఎఫర్ట్ పెట్టి.. మంచి అవుట్ పుట్ ఇవ్వడానికి ప్రయత్నం చేశాము. జూలై 31 విడుదలవుతున్న ఈ సినిమాని అందరూ థియేటర్లకు వచ్చి ఆదరిస్తారని కోరుకుంటున్నాను.

## రష్మిక మందన్న మైసా షూటింగ్ ప్రారంభం

నేషనల్ క్రష్ రష్మిక మందన్న రవీంద్ర పుల్లె డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్న 'మైసా' అనే పవర్‌ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తో రాబోతున్నారు. ఈ చిత్రం ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో బజ్‌ను సృష్టించింది. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ మైసాను భారీ బడ్జెట్‌తో పాన్-ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మైసా ఈ రోజు పూజా కార్యక్రమంతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. దీనికి కోర్ టీం హాజరయ్యారు. సురేష్ బాబు క్లాప్ కొట్టారు. రవి కిరణ్ కోలా కెమెరా స్విచ్ ఆన్ చేశారు. స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేసిన హను రాఘవపూడి ముహూర్తపు షాట్‌కు గౌరవ దర్శకత్వం చేశారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ రేపు హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. మొదటి షెడ్యూల్‌లో రష్మిక టీంలో జాయిన్ కానుంది. మైసా గోండ్ తెగల బ్యాక్ డ్రాప్ లో హై-ఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఉండబోతోంది. రష్మిక మందన్న ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవాతర్ లో కనిపిస్తుంది. ఈ చిత్రానికి సూర్య 'రెట్రో' సినిమాకి పని చేసిన శ్రేయాస్ పి కృష్ణ డీవోపీగా పని చేస్తున్నారు. యాక్షన్ ని 'కల్కి 2898 ఏ డీ' ఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు. మిగతా టెక్నిషియన్స్ విషయంలో సర్‌ప్రైజెస్ వుంటాయి. మొదటగా మ్యూజిక్ డైరెక్టర్ ఎవరో రివీల్ చేయబోతున్నారు. మరిన్ని ఎక్సైటింగ్ అప్‌డేట్స్ రానున్నాయి.




## 'చైనా పీస్' టీజర్ చాలా నచ్చింది తప్పకుండా మంచి విజయాన్ని సాధిస్తుంది

నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాధ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'చైనా పీస్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్ లో తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ ని క్రియేట్ చేసింది. మేకర్స్ మేకర్స్ ఈ సినిమా టీజర్ ని రిలీజ్ చేశారు. పీపుల్ స్టార్ సందీప్ కిషన్ టీజర్ లాంచ్ ఈవెంట్ కి ముఖ్య అతిథిగా విచ్చేసి టీజర్ ని లాంచ్ చేశారు. యూనిక్ కాన్సెప్ట్, ప్రెజెంటేషన్, యాక్షన్, థ్రిల్ ,హ్యూమర్ ఎలిమెంట్స్ తో టీజర్ అదిరిపోయింది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో పీపుల్ స్టార్ సందీప్ కిషన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈవెంట్ తో మీ అందరిని కలవడం చాలా ఆనందంగా ఉంది. టీమ్ అందరితో కలిసి ఈ టీజర్ ని సెలబ్రేట్ చేసుకోవడం వెరీ హ్యాపీ. నేను ఈవెంట్ కి రావడానికి కారణం నిహాల్. తను టీజర్ పంపించాడు. నాకు చాలా నచ్చింది. తను సినిమాని ప్రేక్షకుల వద్దకు చేరవేయానే ఆరాటం నాకు చాలా నచ్చింది. తను ఈ వేడుకలో మాట్లాడిన మాటలు కూడా నాకు చాలా నచ్చాయి.

ఒక సినిమాను తీసి రిలీజ్ చేయడమే పెద్ద సక్సెస్. ప్రేక్షకులకు సినిమా నచ్చితే అదంతా బోనస్ అని భావించాలి. మన ఆలోచనల్ని దేశం మొత్తం చెప్పడానికి బెస్ట్ ప్రాసెస్ సినిమానే. ఫేమస్ అవ్వాలనుకుంటే రీల్స్ చేసి కూడా ఫేమస్ అవ్వచ్చు. ఇది ఒక స్పై ఫిల్మే కాదు స్పై కామెడీ, సీరియస్ కామెడీ కూడా ఉంది. దర్శకుడు ఈ కథని నమ్మాడు. నమ్మింది చిత్రీకరించాడు నిహాల్ సూర్య



వీళ్ళందరిలోనూ ఒక నిజాయితీ ఉంది. తప్పకుండా ఆ నిజాయితీని మనందరం అప్రిషియేట్ చేయాలి. ఒక కొత్త ఫిలిం మేకర్స్ కొత్త నటించినప్పుడు ఆ సినిమాకు వెళ్లి వాళ్ళ ఆలోచన ని చూడడం ఒక బ్యూటిఫుల్ ఎక్స్పీరియన్స్. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. టీజర్ చాలా బాగుంది. సినిమా కూడా చాలా బాగుంటుందని కోరుకుంటున్నా'అన్నారు.

### ఆగస్ట్ 8న థియేటర్స్‌లో
## 'బాలుగాడి లవ్ స్టోరీ"

ఆకుల అఖిల్, దర్శక మీనన్, చిత్రం శ్రీను, గడ్డం నవీన్, చిట్టిబాబు, రేవతి ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'బాలుగాడి లవ్ స్టోరీ'. శ్రీ ఆకుల భాస్కర్ సమర్పణలో భామ క్రియేషన్స్ పతాకంపై ఆకుల మంజుల నిర్మిస్తున్న చిత్రానికి యల్. శ్రీనివాస్ తేజ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బాలుగాడి లవ్ స్టోరీ సినిమా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆగస్ట్ 8న విడుదల కాబోతోంది. ఈ సినిమాను 'సిల్వర్ స్క్రీన్' గణేష్ భారీ రిలీజ్ చేయబోతున్నారు, బాలుగాడి లవ్ స్టోరీ సినిమా ఆద్యాంతం నేటి యూత్ కు నచ్చేలా రొమాన్స్, యాక్షన్, సస్పెన్స్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉండబోతున్నాయి. ఈ సినిమా పట్ల చిత్ర యూనిట్ కు మంచి విశ్వాసం ఉంది.



ఆకుల అఖిల్, దర్శక మీనన్, చిత్రం శ్రీను, జబర్దస్త్ గడ్డం నవీన్, జబర్దస్త్ చిట్టిబాబు, రేవతి, లక్ష్మి, రాఘవరావు, మహేష్, సూరజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సమర్పణ శ్రీ ఆకుల భాస్కర్, బ్యానర్ భామ క్రియేషన్స్, రైటర్, డైరెక్టర్ యల్. శ్రీనివాస్ తేజ్, నిర్మాత ఆకుల మంజుల, డి.ఓ.పి రవి కుమార్ నీర్ల, మ్యూజిక్ డైరెక్టర్ ఘనశ్యామ్, ఎడిటర్ యాదగిరి కంజారాల లుగా వ్యవహరిస్తున్నారు.

# స్పోర్ట్స్ | SPORTS

## ఇంగ్లాండ్‌తో ఐదో టెస్టుకు రిషభ్ పంత్ దూరం

మాంచెస్టర్ వేదికగా జరిగిన్న నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ గాయపడిన టీమ్‌ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఐదో టెస్టుకు దూరమయ్యాడు. ఆ విషయాన్ని బీసీసీఐ ఇటీవల అధికారికంగా ప్రకటించింది. తన కుడి కాలుకు ఫ్యాక్చర్ కావడం వల్లే ఐదో టెస్టులో పంత్ ఆడడం లేదని వెల్లడించింది. అతడి స్థానంలో తమిళనాడు వికెట్ కీపర్ బ్యాటర్ జగదీశన్‌ను ఎంపిక చేసినట్లు తెలిపింది.అయితే నాలుగో టెస్టులో తొలి రోజు బ్యాటింగ్ చేస్తుండగా రిషభ్ గాయపడ్డాడు. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ చేసేందుకు ప్రయత్నించగా, బంతి నేరుగా పాదానికి బలంగా తగిలింది. దీంతో స్టేడియంలోనే బాధతో పంత్ విలవిలలాడాడు. 37 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్ అయ్యాడు. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. నాలుగో టెస్ట్‌కు కోచ్ గౌతమ్ గౌంభీర్ స్పందించాడు. కాలికి గాయంతోనే పంత్ బ్యాటింగ్ చేశాడని, అతణ్ని ఎంత పొగిడినా తక్కువేనని అన్నాడు.రాబోయే తరాలు ఇలాంటి ఇన్నింగ్స్‌ల గురించి చర్చించుకుంటాయని పేర్కొన్నాడు. పంత్ మంచి ఫామ్‌లో ఉన్న సమయంలో ఇలా గాయపపడం చాలా దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. అతడు తొందరగా కోలుకొని త్వరగా జట్టులోకి చేరతాడని ఆశిస్తున్నానని, టెస్టు క్రికెట్‌లో రిషభ్ చాలా విలువైన ఆటగాడంటూ మ్యాచ్



దూరమవుతాడని అంతా అనుకున్నారు.కానీ గాయం వేధిస్తున్నప్పటికీ రెండో రోజు బరిలోకి దిగాడు. హాఫ్ సెంచరీ (54) బాదాడు. అయితే గాయం వల్ల పంత్ కీపింగ్ చేయలేదు. అతడికి సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన ధ్రువ్‌జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు. నాలుగో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా రిషభ్ బ్యాటింగ్‌కు దిగలేదు. గాయం పెద్దది కావడంతో అతడు మ్యాచ్ నుంచి వైదొలిగినట్లు బీసీసీఐ పేర్కొంది.బీసీసీఐ మెడికల్ టీమ్ పంత్ ఆరోగ్య పురోగతిని నిరంతం పర్యవేక్షిస్తూనే ఉందని కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. అతడు తొందరగా జట్టులోకి రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఐదు టెస్ట్‌కు పంత్ దూరమవ్వడంపై అయ్యాక గంభీర్ మాట్లాడాడురు.కాగా, మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్టు డ్రాగా ముగిసింది. రవీంద్ర జడేజా (107ని), వాషింగ్టన్ సుందర్ (101ని) అసాధారణ ఆటతో మ్యాచ్‌ను డ్రాగా ముగిసేలా చేసారు.

అంతకుముందు శుభ్‌మన్ గిల్ (103) శతకం బాదేశాడు. కేఎల్ రాహుల్ (90) త్రుటిలో సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. అయితే నాలుగో మ్యాచ్ డ్రాతో ప్రస్తుతం 2-1 తేడాతో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. ఐదో టెస్టు ఈనెల 31న లండన్‌లోని ఓవల్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సిరీస్ 2-2 తేడాతో ముగియనుంది.

### మామ.. ఆఖరి మ్యాచ్ గెలవండి

**టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్**

ఇంగ్లండ్‌తో ఆఖరి టెస్ట్‌లో విజయం సాధించాలని టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ సహచర ఆటగాళ్లను కోరాడు. దేశం కోసం గెలుద్దామని పిలుపునిచ్చాడు. ఆదివారం ముగిసిన నాలుగో టెస్ట్‌ను అద్వితీయమైన పోరాటంతో టీమిండియా డ్రా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ రిషభ్ పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ షాట్ ఆడే ప్రయత్నంలో బంతి అతని కుడి పాదానికి బలంగా తాకింది. దాంతో పంత్ కుడికాలి చివరి వేలికి ఫ్రాక్చర్ అయ్యింది. ఈ గాయంతోనే తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన పంత్.. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.రెండో ఇన్నింగ్స్‌లోనూ బ్యాటింగ్ చేసేందుకు సిద్ధమయ్యాడు. కానీ జడేజా-వాషింగ్టన్ సుందర్ ఆ అవసరం రాకుండా ఆడి మ్యాచ్‌ను డ్రా ముగించారు. తీవ్రంగా గాయపడిన పంత్.. ఆఖరి టెస్ట్‌కు దూరమయ్యాడు. అతనికి 6 వారాల విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు.ఈ క్రమంలోనే నాలుగో టెస్ట్ అనంతరం టీమిండియా ఆటగాళ్లను ఉద్దేశించి రిషభ్ పంత్ మాట్లాడాడు. 'నా జట్టుకు ఒకే ఒక్క సందేశం ఇస్తున్నా. మామ మనం గెలుద్దాం. దేశం కోసం విజయం సాధిద్దాం. వ్యక్తిగత లక్ష్యం కంటే జట్టు కోసం ఆడుదాం. నేను

### ఫిడే మహిళల ప్రపంచకప్
## విజేతగా దివ్య దేశ్‌ముఖ్

**ఫైనల్లో కోనేరు హంపి ఓటమి**

ప్రపంచ మహిళల చెస్ చాంపియన్ గా దివ్య దేశ్ ముఖ్ విజయం సాధించారు. టైబ్రేక్ కు దారి తీసిన ఫైనల్లో దివ్య .. కోనేరు హంపీని ఓడించారు. దివ్య దేశ్ ముఖ్ వయసు 19 ఏళ్లు మాత్రమే. చిన్న వయసులోనే ప్రపంచ కప్ టైటిల్ సాధించి రికార్డు సృష్టించారు. ఫైన్‌లో హంపి తీవ్రంగా పోరాడింది, కానీ దివ్య దేశ్‌ముఖ్ తన కొత్త తరహా ఆటతో హంపీని ఓడించింది.

ఫైనల్‌లో గెలవడం ద్వారా దివ్య గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను డైరెక్ట్ గా సాధించేసినట్లయింది. గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను సాధించడానికి, ఒక ఆటగాడు మూడు GM నార్మ్‌లను, 2500 రేటింగ్‌ను సాధించాలి. దివ్య ఫిడే మహిళల వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా డైరెక్ట్ టైటిల్ సాధించారు.ఇది ఆమెను కొనేరు హంపీ, హరిక ద్రోణవల్లి, ఆర్. వైశాలి తర్వాత భారతదేశం నాల్గవ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచేలా చేస్తుంది. ఫిడే నిబంధనల ప్రకారం మూడు నార్మ్‌లు, 2500 రేటింగ్ అవసరాన్ని దాటవేస్తుంది.




దివ్య ఆక్రమణాత్మక, టాక్టికల్ చెస్ ఆడటంలో మంచి నైపుణ్యం సాధించారు. 19 సంవత్సరాల వయస్సులో, దివ్య తన ఆటలో అసాధారణమైన పరిపక్వతను ప్రదర్శిస్తు న్నారని చెస్ ప్లేయర్లు ప్రశంసిస్తున్నారు.

మహారాష్ట్రలోని నాగ్‌పూర్ కు చెందిన దివ్యా దేశ్ ముఖ్ 2021లో భారతదేశం 21వ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచారు. ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్‌ను గతంలోనే పొందారు. 2025 ఫిడే మహిళల వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ద్వారా ఆమె మొదటి గ్రాండ్‌మాస్టర్ నార్మ్‌ను సాధించింది. ఇప్పుడు టైటిల్ కూడా సాధించి తిరుగులేని భవిష్యత్ ఉందని నిరూపించింది. దివ్య దేశ్‌ముఖ్ అనేక అంతర్జాతీయ జాతీయ టోర్నమెంట్లలో అద్భుతమైన ప్రతిభ చూపింది. జూన్ 2024లో, దివ్య 18 సంవత్సరాల వయస్సులో వరల్డ్ జూనియర్ గర్ల్స్ టైటిల్‌ను గెలుచుకుంది, కొనేరు హంపీ (2001), హరిక ద్రోణవల్లి (2008), సౌమ్య స్వామినాథన్ (2009) తర్వాత ఈ టైటిల్ గెలిచిన నాల్గవ భారతీయ చెస్ ప్లేయర్ గా నిలిచారు. కోనేరు హంపితో పోలిస్తే దివ్య దేశ్‌ముఖ్ పెద్దగా అనుభవం లేని క్రీడాకారిణి. నాగపుర్‌కు చెందిన దివ్య, సీనియర్ విభాగంలో ఆడిన టోర్నీలు కూడా తక్కువగానే ఉన్నాయి. ఈ టోర్నీ ఫైనల్స్ ముందు వరకు గ్రాండ్‌మాస్టర్ హోదా కూడా అందుకోలేదు. 2021లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను పొందింది దివ్య. ఆ తర్వాత 2023లో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది. ఒలింపియాడ్‌లో మూడు పసిడి పతకాలు కూడా దివ్య ఖాతాలో ఉన్నాయి. గతేడాది తొలిసారి 2500 ఎలో రేటింగ్‌ను అందుకుంది. దూకుడైన ఆటతో గ్రాండ్‌మాస్టర్లను కంగుతినిపిస్తోంది.

తాజాగా ప్రపంచకప్‌లో తనకన్నా మెరుగైన రేటింగ్ ఉన్న ద్రోణవల్లి హారిక (క్వార్టర్‌ఫైనల్), జు జినర్ (ప్రిక్వార్టర్స్)పై నెగ్గడమే ఇందుకు ఉదాహరణ. సెమీస్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ జాగ్‌యిపై గెలవడం ఆమెను మరో మెట్టు ఎక్కించింది.

ఇక మహిళల ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన దివ్య దేశ్‌ముఖ్‌ను విశ్వనాధన్ ఆనంద్ అభినందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇది ఉక్కంఠ భరితమైన పోరుని, కోనేరు హంపి కూడా మంచి ఆటతీరు పోరాటస్ఫూర్తిని కనబర్చారని తెలిపారు.

భారత చదరంగానికి ఇది సంబరాలను తెచ్చిన విజయం ఇది అంటూ రాసుకొచ్చారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**